303034

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

టెక్సోమోటార్స్ అండ్ పంపులు
నమ్మదగినవి మన్నికగలవి
TEXMOTOR
నకిలీలకు మోసపోకండి
టెక్సోమోటార్స్ (ఇండియా) కోయంబత్తూరు.

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 301

విజయవాడ శనివారం 3—2—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

యూనీకెమ్
మందులలో నమ్మదగిన పేరు
యూనీకెమ్
లేబొరటరీస్ లిమిటెడ్.
ఎస్. వి. రోడ్, జోగేశ్వరి (వెస్ట్)
బొంబాయి-60, మహారాష్ట్ర (యు.పి)

ఉపగ్రహాల ద్వారా వేశంతో టెలివిజన్ కేంద్రాలనునెలకొల్పే ఆలోచన

తుంబా కేంద్రాన్ని సమితికి అంకితం చేస్తూ ప్రధాని వెల్లడి

భారత్‌లో పారిశ్రామిక, సాంకేతిక రంగాల అభివృద్ధికి విప్లవం

తుంబా కేంద్రం సమితికి అంకితం

రాష్ట్రపతి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : తుంబావద్దగల రాకెట్ ప్రయోగకేంద్రాన్ని సమితి సంస్థగా అంకితంచేయడాన్ని పురస్కరించుకుని, రాష్ట్రపతి డా. జాకిర్‌హుస్సేన్ అణుశక్తి సంఘం అధ్యక్షుడు డా. విక్రమ్ సారాభాయ్‌కి ఈ దిగువ శుభాకాంక్ష సందేశం పంపారు:

"తుంబాకేంద్రాన్ని అంతర్జాతీయ పరిశోధనాకేంద్రగా కొనసాగించేందుకు భారత్‌ను అనుమతించాలని 1965 డిసెంబర్21 తేదీన సమితి 20వ సర్వప్రతినిధినభ నిర్ణయించుకొనడంలో, అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధనా రంగంలో భారత్‌కు స్థానం లభించింది. అంతరిక్షాన్ని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకునేందుకై అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందింప జేయాలన్న మన కార్యక్రమానికి దీనివల్ల శాశ్వతత్వం సమకూరుతుంది.

"తుంబా కేంద్రం సాధించిన విజయాలకు అంతరిక్ష పరిశోధనా విషయాల భారతీయ సంఘాన్ని అణుశక్తి సంఘాన్ని అభినందిస్తున్నాను. ఈ కేంద్రాన్ని సమితి సంస్థగా అంకితం చేస్తున్న తరుణంలో నా శుభాకాంక్షలు అందజేస్తున్నాను."

త్రివేంద్రం, ఫిబ్రవరి 2 :

దారిద్ర్యం, అవిద్యలనుంచి విముక్తి పొందడానికి పోరాటం సల్పుతున్నటువంటి భారతదేశం, 52 కోట్ల మందిగల ప్రజల జీవిత ప్రమాణాలు మెరుగుపరచేందుకు ఆధునిక శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన సంపదను వినియోగించుకోనడానికి తీవ్ర కృషి చేస్తున్న భారతదేశం పునరుజ్జీవం పొందుతున్నట్లు, తుంబా రాకెట్ ప్రయోగకేంద్రం ద్వారా తనకు తెలపిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ చెప్పారు.

ఉపగ్రహాల సహాయంతో దేశంలో టెలివిజన్ కేంద్రాలను అభివృద్ధిపరచే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఆమె తెలియచేశారు. విద్యావ్యాప్తి, అభివృద్ధి సాధనకు టెలివిజన్ తోడ్పడగలదని జాతి సమైక్యతకు అది దోహదకరం కాగలదనికూడా తాము భావిస్తున్నామన్నారు

తుంబా కేంద్రాన్ని అంతర్జాతీయ పరిశోధనా కేంద్రంగా అంకితం చేస్తూ ప్రధాన మంత్రి పై విధంగా పేర్కొన్నారు.

దేశంలో ఈ నాడు పారిశ్రామిక, సాంకేతిక రంగాలలో కొనసాగుతున్న బ్రహ్మాండమైన విప్లవంలో ఈ కేంద్రం ఒక అంశం మాత్రమేనని శ్రీమతి గాంధి అన్నారు.

గత రెండు శతాబ్దాలుగా విదేశీయుల పాలనలో మేధా విషయకంగాను సాంస్కృతికంగాను కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి సంపాదించుకునేందుకు ఈ విప్లవం కొనసాగుతున్నదని అన్నారు.

"సాంకేతిక విజ్ఞానం ఒక తాళపు చెవి వంటిది. విజ్ఞాన కవాటాలు తెరిచి సంపదకు, ఆధిక్యతకు అది దారి చూపుతుంది. ఒకరకంగా చూస్తే స్వాతంత్ర్యానికి కూడా అది అలాంటి సాధనమే. ఆసియా, ఆఫ్రికా ఖండాలు సాంకేతిక రంగంలో పురోగమించలేక పోయినందువల్లను, ఇతరులమీద ఆధారపడుతూ దారిద్ర్యంతో బాధ పడుతున్నాయి" అని శ్రీమతి గాంధి చెప్పారు.

ఆమె తమ ప్రసంగంలో ఇంకా యిలా తెలిపారు:—

"సాంఘిక ప్రగతికి సాధనంగా ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పట్ల తృష్ణ, సాధన అవసరం. సాంకేతిక విజ్ఞానం మరింతసుఖప్రదమైన ప్రపంచ నిర్మాణానికి దారి చూపుతున్నది. అయితే అది మానవునకు ఆత్మవినాశన సాధనాలను కూడా ఇస్తున్నది. మంచికైనా, చెడుకైనా విజ్ఞానశాస్త్రం అమేయమైన శక్తిని సమకూరుస్తున్నందువల్ల దాన్ని మానవులతో మేళవించడం అత్యంతావశ్యకం. విజ్ఞాన శాస్త్రం మూడ నమ్మకాలకు శత్రువు

వివిధ రాజ్యాల మధ్య అవగాహన పెంపొందింప చేయడంలో కూడా విజ్ఞాన శాస్త్రం ముఖ్యమైన పాత్ర నిర్వహించ గలదని ప్రధాన మంత్రి నొక్కి చెబుతూ ఇలా అన్నారు:—

"ఈ నాడు ప్రపంచంలో ఒక రాజ్యంలో మరొక రాజ్యానికి తగినంత పరిచయంలేదు. అపోహలు వృద్ధి చెందుతున్నాయి. భయం, ఈర్ష్య, ఉద్రిక్తతలను సృష్టిస్తాయి. విజ్ఞాన శాస్త్రం ప్రత్యేకించి అంతరిక్ష శాస్త్రం అవగాహన పెంపొందింప జేయడానికి నూతన వారధులను నిర్మించడానికి తోడ్పడుతుంది. ఉపగ్రహ ప్రసారాల వల్లను, ఉపగ్రహ టెలివిజన్ల వల్లను ప్రపంచప్రజలు మరింత సన్నిహితం కాగల అవకాశం ఉన్నది. శ్రద్ధాసక్తులను , జరిపిన కృషిని నేడిక్కడ తెలంగాణా ఎన్.జి.ఓ.ల సంఘాధ్యక్షుడు శ్రీ కె.ఆర్. ఆమోస్ గట్టిగా సమర్థించారు.

ఉద్యోగుల సమైక్య అవసరాలను తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ.ల సంఘం ఏర్పడినదానినుంచి జరుగుతూ వచ్చిన ప్రయత్నాలలో ఎప్పుడూ ఏదో ఒక వర్గాన్ని ముఖ్యముగా నేటివరకు తెలంగాణా ఎన్.జి.ఓ. లను విస్మరించడం జరిగిందని శ్రీ ఆమోస్ ఈ రెండు సంఘాల మధ్య ఏర్పడిన వివాదాలకు కారణాలను విలేఖరుల సమావేశంలో వివరిస్తూ ఆరోపించారు.

ఉద్యోగుల జీవనాధారాలు అంటే కరువు భత్యం పెంపుదల మాత్రమే అనేటువంటి ధోరణి రాష్ట్ర ఎన్.జి.ఓ.ల సంఘ నాయకులలో పాదుకునిపోవడం అత్యంత విచారకరమైన విషయమనికూడా శ్రీ ఆమోస్ చెప్పారు. పాదుపు పేరుతో రాష్ట్రప్రభుత్వం గత ఏడాదిలో మొత్తము అయిదువేలమంది తెలంగాణా ఉద్యోగులను నిరుద్యోగులను చేసిందని, ఈ అయిదువేల ఉద్యోగుల కుటుంబాలు బ్రతుకు తెరువులేక క్షీణస్థితిలో ఉన్నప్పుడు వారిని గూర్చి విస్మరించి, ఉద్యోగాలలో ఉన్నవారికి కరువుభత్యం పెంపుదలకోసం ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ.ల సంఘం పోరాడటంలో ఉన్న సమంజసత్వాన్ని ప్రజలే నిర్ణయించవచ్చునని ఆయన చెప్పారు. "గత ఏప్రిల్ నుంచి తొలగింపబడిన నిరుద్యోగులను గూర్చి రాష్ట్ర సంఘం ఏమిచేసింది ? ఒకసారి ఆత్మ పరీక్ష చేసుకోవాలి"ని ఆయన వాదించారు.

"అసలు రాష్ట్ర సంఘ చరిత్రను చూస్తే, ఎంతోసేవున్నూ సమ్మెలు చేయాలనే దృక్పథమేగాని, ముందుగా శాంతియుత పద్ధతులను

(మిగతా 3 వ పేజీలో)

ఎన్. జి. ఓ. లకు జీతాల బట్వాడా

జిల్లా కలెక్టర్లకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక వితనిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 2 :

సమ్మె విరమించడానికి ఎన్. జి ఓ ల సంయుక్త కార్యాచరణ సమితి నిర్ణయించిన దృష్ట్యా నిరసన లేఖలను ఉపసంహరించుకున్నందున వెంటనే జీతాలు బట్వాడా చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. టి. రాజు అన్ని జిల్లాల కలెక్టర్లకు, జడ్జీలకు టెలిగ్రామల ద్వారా ఉత్తర్వులు పంపారు.

మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో ముఖ్యమంత్రి శ్రీ కె.బ్రహ్మానందరెడ్డి నిన్నరాత్రి ఇక్కడకు తిరిగివచ్చిన వెంటనే సమ్మె విరమించాలని ఎన్.జి.ఒ.లు తీసుకున్న నిర్ణయంపట్ల హర్షం ప్రకటించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి. రాజు ఎన్.జి.ఒ. ల ప్రతినిధులను కలుసుకుని చర్చించారు.

ఉద్యోగుల సర్వీసు పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొంటుందని, ఈ విషయంలో కృషి కొనసాగిస్తుందని ఉద్యోగులకు హామీ ఇవ్వవలసినదిగా ముఖ్యమంత్రి తనతో చెప్పారని శ్రీ రాజు పత్రికలవారితో అన్నారు.

ఎన్.జి.ఒ.ల సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ ఎ. శ్యామసుందరరావు సమ్మె విరమించాలని తాము తీసుకున్న కారణాలేవో వెల్లడించడానికి నిరాకరించారు.

సమ్మె పిలుపుకు ఉద్యోగులు సంసిద్ధత తెలిపారని, కాని కొన్ని అసాధారణమైన పరిస్థితుల ప్రాబల్యంవల్ల, తాము సమ్మె తంపు విరమించామని, అన్ని సమస్యలు గురించి సంయుక్త కార్యాచరణసమితి త్వరలో సమావేశమై చర్చించగలదని ఆయన తెలిపారు.

ఆంధ్ర ఎన్. జి. ఓ సంఘం ప్రకటన

తెలంగాణా సంఘాధ్యక్షుని విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 2 : ఉద్యోగుల సమస్యలను వారి ఉద్యోగ స్థితిగతులను మెరుగుపరచడంలో ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ. ల సంఘం నేటివరకు కనబరస్తూ వచ్చిన



అధికార భాషా సమస్యపై ముఖ్యమంత్రులతో చర్చ

ప్రధాని సంకల్పం : సమిష్టి అభిప్రాయ సేకరణకు పరదా పడ్డ మొదటి సారి

బెంగుళూరు ఫిబ్రవరి 2

భాషా సమస్యపై వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు జరపాలని తాము సంకల్పించినట్లు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులకు తెల్పారు.

శ్రీమతి గాంధి తిరువేంద్రం వెడుతూ బెంగుళూరు విమానాశ్రయంలో కొద్ది సేపు ఆగారు. భాషాసమస్యపై పత్రికా విలేఖరులు అడిగిన అనేక ప్రశ్నలకు ఆమె సమాధానాలు చెప్పారు.

"దేశ సమైక్యత అతి ప్రధానమైనదన్న విషయం మనస్సులో ఉంచుకుని భాషా సమస్యను మనం దీర్ఘకాలిక దృక్పథంతో పరిశీలించవలసి ఉంటుంది. యువజనుల దీర్ఘకాలిక శ్రేయస్సును కాపాడవలసి ఉంది. ఉత్తరాది, దక్షిణాది కూడా త్రిభాషాసూత్రాన్ని మనం అమలు చేసుకోవాలి" అని ఆమె వివరించారు.

భాషాసమస్యపై సమిష్టి అభిప్రాయాన్ని గాని లేదా మధ్యేమార్గాన్నిగాని రూపొందించుకునే అవకాశం లేదా ? అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు శ్రీమతి గాంధి ప్రత్యుత్తరమిస్తూ, ఇంత విభిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పుడు సమిష్టి అభిప్రాయాన్ని రూపొందించుకునే వీలు ఉంటుందా అని తమకు అశ్చర్యం కలుగుతున్న దన్నారు. అయినప్పటికీ ప్రయత్నించడానికి తాము ఎల్లప్పుడూ సుముఖంగానే వున్నామని కూడా ఆమె అన్నారు.

ఈ సమస్యపై రాజీ కుదిరే అవకాశాలను గూర్చి అడుగగా, ఆ రాజీ ఎలా పనిచేస్తుందో చూడవలసి ఉన్నదని ప్రధానమంత్రి చెప్పారు.

అన్నివర్గాలవారితోనూ, ఈ విషయమై చర్చలు జరపడానికి తాను సుముఖంగా ఉన్నట్లు దేశీయాంగమంత్రి పార్లమెంటులో ఇదివరకే ప్రకటించి ఉన్నారని శ్రీమతి గాంధి చెప్పారు.

భాషాసమస్యపై అనుసరించే వైఖరి ఉద్వేగభరితమైనదిగా కాకుండా హేతుబద్ధమైనదిగా ఉండాలని ఆమె హితవు చెప్పారు.

భాషాసమస్యపై కేంద్రం అనవసరమైన గొడవ రెచ్చగొట్టిందంటూ, ఒక విలేఖరి చేసిన సూచనను ప్రధానమంత్రి ఖండించారు. జరిగిందేదో దక్షిణాదివారు కోరినట్లుగానే జరిగిందన్నారు. దీనిని "కావాలని" అపార్థం చేసుకుంటున్నారనీ, కొన్నివర్గాలవారు ఆరోపించినట్లు భాషావివాదంపై కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించిన తీర్మానం "హానికరమైనది" కాదనీ ఆమె వివరించారు.

ఈ తీర్మానంపై కేంద్రప్రభుత్వం ఎప్పుడు చర్యతీసుకుంటుందో చెప్పడం కష్టమని ప్రధానమంత్రి చెప్పారు.

ద్విభాషాసూత్రంపై మద్రాసు శాసనసభ ఇటీవల చేసిన తీర్మానంపై కేంద్రం వైఖరి ఏమిటని ప్రశ్నించగా, "నేనే ఉండి చూద్దాం" అని ప్రధానమంత్రి ప్రత్యుత్తరమిచ్చారు.

రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ బి. డి. జెట్టి విమానాశ్రయంలో ప్రధానమంత్రికి స్వాగతం చెప్పి, తోటి మంత్రులను, ఇతర ప్రముఖులను పరిచయం చేశారు.

శ్రీమతి గాంధి వెంట సమితిలోని భారత రాయబారి శ్రీ జి. పార్థసారథి, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ రాజేశ్వరదయాల్, కాబినెట్ కార్యదర్శి శ్రీ డి. ఎస్. జోషి ఉన్నారు.

తుంబా రాకెట్ కేంద్రాన్ని అంకితం చేసే సందర్భంగా సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ పంపిన సందేశాన్ని తీసుకువచ్చిన ఉప కార్యదర్శి శ్రీ ఫిలిప్ డిసెనెస్‌కూడా ఆవిమానంలోనే ఇక్కడకు వచ్చారు.

శాసనసభ కాంగ్రెస్

ఫిబ్రవరి 11 న ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 : త్వరలో ప్రారంభం కానున్న శాసనసభ, శాసనమండలి సమావేశాలలో తలయెత్తనున్న అనేక ముఖ్యాంశాలపై చర్చజరిపేందుకై శాసనసభాకాంగ్రెస్ పార్టీ ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం పదిగంటలకు శాసనసభాభవనంలో సమావేశం జరుపుతుంది.

ఒంగోలులో విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జి

ఇద్దరికి గాయాలు: 8 మంది అరెస్టు: 114 వ సెక్షన్ అమలు

హైదరాబాద్, ఫిబ్రవరి 2: విద్యార్థుల హిందీ వ్యతిరేక ఆందోళనను పురస్కరించుకొని, తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అనుబంధించిన అన్ని కళాశాలలను నేడు నిరవధికంగా మూసివేశారు.

ఈ కళాశాలలను నిన్న తెరిచారు. అయితే విద్యార్థులు హిందీపట్ల నిరసనగా తమ తరగతులకు గైరుహాజరు అయినారు.

గుంటూరు జిల్లా ఒంగోలులో విద్యార్థులు 144వ సెక్షన్‌ను ధిక్కరించి పూరేగింపు జరపడంతో పోలీసులు లాఠీఛార్జి జరిపారు. యిద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలు తగిలాయి. ఎనిమిది మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

అనకాపల్లివద్ద రెండు గూడ్సురైళ్ళను అడ్డుపెట్టి నిరసనకారులు 25 మంది విద్యార్థులను నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రిన్సిపాల్ బోర్డు చేసుకోవడంలో తర్వాతవారిని విడుదల చేశారు.

రాజమండ్రిలో బాలురు బాలికల పాటశాలకు వెళ్ళి సమ్మెలో చేరవలసిందిగా వారిని ఒత్తిడి చేశారు. అయితే బాలికలు తిరస్కరించడంతో బాలురు రాళ్ళు విసిరారు. పాటశాల అధికారులు స్కూలుకు మూసివేశారు.

చిత్తూరు జిల్లాలోని పుంగనూరులో ఆందోళనకారులు రైలుపట్టాలు తీగలను త్రెంచివేశారు. ఒక ప్యాసింజరు రైలును నిలిపివేశారు.

—:o:—

విశాఖలో కాలేజీలు మూసివేత

విశాఖపట్నం, ఫిబ్రవరి 2 : నిన్నటి సంఘటన దృష్ట్యా విశాఖపట్నంలోని ఇంజనీరింగ్, ఆర్ట్స్ సైన్సు కళాశాలలను నేటి నుండి 15 రోజుల పాటు మూసివేయాలని ఆంధ్రవిశ్వవిద్యాలయం అధికారులు నేడు నిర్ణయించారు.

విద్యార్థులు తమ ఆందోళనను ప్రశాంతంగా కొనసాగించగలరనీ, దవుర్జన్య చర్యలు జరుగకుండా అధికారులు కలెక్టరుకు సహకరించాలనీ విజ్ఞప్తి చేశారు.

జనవరి 24వ తేదీనుండి పట్టణంలోని విద్యా సంస్థలు మూసివేయాలని కలెక్టరు ఆదేశాలు జారీచేశారు. నిన్నటి సంఘటనల అనంతరం కళాశాలలు మూసివేయాలని విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడికి జిల్లా అధికారులు సలహాయిచ్చారు.

వియత్నాంలో ఇంకా తీవ్రపోరాటం

సైగాన్, ఫిబ్రవరి 2:

సైగాన్ చుట్టు ప్రక్కలగల కీలక పట్టణాలను ఆక్రమించుకోకుండా వియత్కాంగ్‌లను అమెరికా, దక్షిణ వియత్నాంల సైన్యాలు నిరోధిస్తున్నాయి. రాజధాని అయిన సైగాన్‌లో గెరిల్లాలు అప్పుడప్పుడు దాడులు జరుపుతూనే ఉన్నారు.

నియుత్‌రాంగ్‌ల తీవ్రమైన దాడి వల్ల సైగాన్‌కు 55 మైళ్ల దూరంలో విన్‌లాంగ్ పట్టణం అమెరికా నౌకా స్థావరాన్ని ఖాళీ చేశారు. ఈ పట్టణాన్ని స్వాధీనం చేసుకొనేందుకు అమెరికా సైనికులను విమానాలలో దింపారు.

దీనికి కొద్ది మైళ్ల దూరంలో జెన్‌తై పట్టణం స్వాధీనం చేసికొనేందుకు వియత్కాంగులు అమెరికా, దక్షిణ వియత్నాం సైన్యాలతో తీవ్రమైన పోరాటం జరుపుతున్నారు. ఈ పట్టణం సైగాన్‌కు దక్షిణంగా ఏభై మైళ్ల దూరంలోఉంది.

సైగాన్‌కు పశ్చిమంగా ఏభై మైళ్ల దూరంలోనిమరోరాష్ట్ర రాజధాని హెన్‌హోయ్‌పై

(మిగతా 4 వ పేజీలో)

జాతీయ పరపతి మండలి ఏర్పాటు

వ్యవసాయం వంటి ముఖ్యమైన రంగాలకు ఋణ సౌకర్యాలకల్పనకై కేంద్రం చర్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 :

కేంద్ర ప్రభుత్వం నేడు 25 మంది సభ్యులుగల జాతీయ పరపతి మండలిని ఏర్పాటు చేసింది. ఈ మండలికి ఉపప్రధాని, ఆర్థికమంత్రి అయిన శ్రీ మొరార్జీదేశాయ్ అధ్యక్షులు.

రిజర్వుబ్యాంకు గవర్నరు శ్రీ ఎల్. కె. జా ఈ మండలి ఉపాధ్యక్షుడుగా వుంటారు. ఈ మండలి మూడేళ్ళపాటు పని చేస్తుంది.

వివిధ రంగాలకు ఇవ్వదగు ఋణాలపై చర్చించి, ప్రాధాన్యతను నిర్ణయించి, ప్రణాళికా లక్ష్యాలకు, జాతీయ ఆర్థిక విధానానికి అనుగుణంగా వివిధ రంగాలకు పరపతి సౌకర్యాలు కలిగించడంలో ప్రభుత్వానికి, రిజర్వు బ్యాంకుకు ఈ పరపతి మండలి సహాయపడుతుంది.

ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలనుంచి బ్యాంకు ఋణాలకోసం వచ్చే అభ్యర్థనలను ఈ మండలి ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంది.

అందుబాటులోవున్న వనరులను, ప్రాధాన్యగల రంగాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని గ్రాంటులు, ఋణాలు మంజూరు విషయంలో ప్రాధాన్యతలను నిర్ణయిస్తుంది. ముఖ్యంగా ఈ విషయంలో వ్యవసాయం లఘుపరిశ్రమలు, ఎగుమతుల రంగాలకు ప్రాధాన్యమిస్తుంది.

మంజూరు చేయబడిన ఋణాలు సమర్థవంతంగా వినియోగించబడేందుకు వీలుగా వాణిజ్య, సహకార బ్యాంకుల పరపతి, పెట్టుబడి విధానాలలో సమన్వయం సాధనకు కృషి చేస్తుంది.

మండలి అధ్యక్షుడుగానీ, ఉపాధ్యక్షుడుగానీ లేనిపక్షాన ఇతర సమస్యలను కూడా ఇది పరిశీలిస్తుంది.

బ్యాంకులపై సామాజిక అదుపు పథకంలో భాగంగా ఈ మండలి ఏర్పాటు చేయబడింది.

ఈ మండలిలో అయిదుగురు శాశ్వత సభ్యులు వుంటారు. వారు ఉపప్రధాని, రిజర్వుబ్యాంకు గవర్నర్, ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు, ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఆర్థిక వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి, వ్యవసాయ రిసైన్స్ కార్పొరేషన్ చైర్మన్.

మిగతా 20 మంది సభ్యులలోను బ్యాంకులు, భారీ, మధ్యరకం, లఘుపరిశ్రమల రంగాల ప్రతినిధులు, వ్యవసాయ, సహకార సంస్థల ప్రతినిధులు, ఆర్థికవేత్తలువున్నారు.

బ్యాంకుల ప్రతినిధులు: శ్రీయుతులు ఎ. హెచ్.భాభా (సెంట్రల్ బ్యాంకు), వి. టి. దేసాయి (స్టేట్‌బ్యాంక్‌చైర్మన్), బి. కె. దర్ (యునైటెడ్ బ్యాంకుచైర్మన్—తూర్పు ప్రాంతీయ బ్యాంకుల ప్రతినిధి), టి. ఎ. పాయ్ (సిండికేట్ బ్యాంకు చైర్మన్—దక్షిణాది బ్యాంకుల ప్రతినిధి.)

—:o:—

వాణిజ్య సభనుంచి ఆఫ్రేషియా దేశాల వాకౌట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: సమితి వాణిజ్యాభివృద్ధి ద్వితీయ మహాసభలో ప్రసంగించడానికి దక్షిణాఫ్రికా ప్రతినిధి నేటి మధ్యాహ్నం లేచి నిలబడగానే, ఆఫ్రికా, ఆసియా, సోషలిస్టు దేశాల ప్రతినిధులు సభనుంచి వాకౌట్ చేశారు. —(యు.ఎన్.ఐ.)

—:o:—

చక్కెర విధానం

జగ్‌జీవన్ రామ్ వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి2: చక్కెర విషయంలో ప్రభుత్వం అనుసరించిన విధానం విజయవంతమైందని, చెరకు ఉత్పత్తిదారులకు యిలోధికమైన ప్రోత్సాహం యివ్వజూపడంవల్ల, చెక్కెర మిల్లులకు మరింతగా చెరకు అభిస్తున్నదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవనరామ్ నేడిక్కడ అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ ఏడాది గత సంవత్సరంకన్నా ఎక్కువ చక్కెర ఉత్పత్తి కాగలదని భావించబడుతున్నదని ఆయన తెలిపారు.

—:o:—

ఫిబ్రవరి 8 న థాంట్ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఫిబ్రవరి 8వ తేదీన యిక్కడకు రానున్నారని తెలుస్తున్నది. ఆయన యిక్కడ కొద్ది రోజులు వుంటారు.

ఆయన సమితి వాణిజ్యాభివృద్ధి ద్వితీయ మహాసభలో ప్రసంగిస్తారు. ఆయన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో సంభాషణలు కూడా జరుపుతారు.

ఈ వారం!
ఆంధ్రసచిత్రవారపత్రిక
కుక్కలని కరచి కుందేలు
రష్యన్ ఛలోక్తులు
మద్రాసులో అందాల పోటీ
చేతి ఖర్చులు
మాత్రబదులు సూది
గ్రహణం, ఆకలి, చదువు— ఫలు
ఇంకా వో యితర ఆకర్షణ తో
వెలువడింది!

రేడియో

జపాన్ మోడల్ ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ నెలకు రు. 10 చొ. వాయిదా పద్ధతిలో పొందండి. Prince Traders, P. Box 1406, Delhi-6.

గ్రామోద్యోగులకు

డ్రాయింగ్ రూల్సు ఇంగ్లీషు రు. 1. తెలుగు కాపీ రు. 1—50. "గ్రామోద్యోగి" రివల్లిక్ పంచిక రు. 1. "గ్రామోద్యోగి" సాలుచందా 6 రూ. మేనేజరు, గ్రామోద్యోగి, తెనాలి—1

అమ్మకము

అమ్మకమునకు 5Y.H.R.రష్టన్‌హారిజాంటల్ ఆయిల్ ఇంజను 26H.P.ఒక సంవత్సరం వాడినది. వివరములకు ఎస్. వెంకటస్వామి నాయుడు, బాంబే స్టేటు ఫ్యాక్టరీ, మార్కాపురం, కర్నూలుజిల్లా.

వైద్యము

అప్లోదకరమగు వైద్యము
(Painless Medical Aid)

ఆపరేషన్, ఇంజక్షన్లు అవసరము లేకుండా డాక్టరు షూన్లర్ బయోకెమిక్ వైద్యవిధానము చాల వ్యాధులను నివారించగలదు. దీర్ఘకాలముండి బాధించు ముక్కు, గొంతు వ్యాధులు (టాన్సిల్సులోపో) అధికముగా తుమ్ములు, బురోరియా(తెలుపు అగుట) బహిష్టు సంబంధమైన బాధలు, ఉదరమందు జనించు నొప్పులు, కీళ్ళవాపులు, నొప్పులు తదితర బాధలు తక్షణమే నివారించి రక్షణ పొందవలసియున్నది. అలస్యము అపాయకరము. మీ బయో కెమిక్ డాక్టరును సంప్రదించండి. లేదా వివరము లతో మాకు వ్రాయండి. J. V. R. Biochem Medical Aid centre, Hanumanpet, Vijayawada 3.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నెం. DEN/GB/RJY 2 68

ఈ క్రింద తెలిపిన పనికి సీలు వేసిన టెండర్లు డివిజనల్ ఇంజనీర్, గోదావరిబ్రిడ్జి, దక్షిణ మధ్య రైల్వే, రాజమండ్రి వారిచే కోరబడుచున్నవి.

1. పని పేరు:—కొవ్వూరు, రాజమండ్రి మధ్య రెండవ రైలు మార్గము నిర్మాణము—గోదావరిపై రెండవ వంతెన నిర్మాణములోనూ విజయవాడ—వాల్తేరు సెక్షను మీద—రాజమండ్రి రైల్వే స్టేషను నుండి రెండవ గోదావరి వంతెన అబట్‌మెంటు నెం. 1 వరకు అప్రోచ్‌కు ఏర్పాటుకు ఎర్త్‌వర్కు.

2. సుమారు విలువ — లోపుగా :— రు. 4,90,750/—

3. చెల్లించవలసిన ధరావతు :— రూ. 12,269 (పన్నెండువేలు, రెండు వందల అరవై తొమ్మిది రూపాయిలు మాత్రము).

4. పని పూర్తి చేయవలసిన కాలము :— 12 నెలలు.

5. టెండరు ఫారము ఖరీదు : 10/— (పది రూపాయిలు మాత్రము)

6. టెండరు ఫారము జారీకి ఆఖరుతేది : 24—2—68 మ : 3—00 గం. వరకు.

7. ధరావత్తు దాఖలుకు ఆఖరు తేది :— 24—2—68 మ : 12—00 గం. వరకు

8. టెండర్లు అందుకొను తేది, కాలము: 27—2—68 మ : 3—00 గం. వరకు

9. టెండర్లు తెరచు తేది, కాలము :— 27—2—68 మ : 3—30 గంటలు.

గమనిక:— పనికిగాను ధరావతుసొమ్మును వీస్ క్యాషియర్, దక్షిణ మధ్యరైల్వే, సికింద్రాబాద్ లేక సీనియర్ సెక్షన్ క్లర్కు, కన్‌స్ట్రక్షన్, రాజమండ్రి (ద.మ.రైల్వే) లేక డివిజనల్ సేమాస్టర్, ద.మ.రైల్వే, విజయవాడ వారికి పై తెలిపిన గడువు తేదీన మ : 12—00 గంటలలోగా చెల్లించి పొందిన నగదు రశీదును టెండరు ఫారమునకు జతపర్చి సంపవలెను. ధరావత్తు సొమ్ము చెల్లించినట్లు రశీదు జత పర్చక పంపిన టెండర్లు (అప్‌సమ్ డిపాజిట్ల విషయములో మినహా) నిరాకరించెదరు.

2. ఇతర రైల్వేల వద్ద చెల్లించిన అప్‌సమ్ డిపాజిట్టు పరిగణనకు తీసుకొనరు. అప్‌సమ్ ధరావత్తు సొమ్ము సదుపాయము పొందదలచిన టెండరర్లు ఈ రైల్వేకు అప్‌సమ్ ధరావత్తు క్రింద నిర్ణయించిన మొత్తమును క్రొత్తగా చెల్లించవలసి యుండును.

3. టెండరుతో పాటు ఇన్‌కంటాక్సుక్లియరెన్సు సర్టిఫికేటు, సాల్వెన్సీ సర్టిఫికేటు, అనుభవమును తెలుపు యోగ్యత పత్రములు తప్పక జతపర్చి పంపవలెను. లోగడ పంపియున్నట్లయితే ఏ సందర్భములో పంపినది, వివరములు తెలియ పర్చవలెను. సంస్థలైతే పార్టనర్‌షిప్ డీడ్, పవర్ ఆఫ్ అటార్నీ కూడా దాఖలు పర్చవలెను.

4. ఇతర వివరములు టెండరు ఫారములలో కలవు. ఈ ఫారములు ఖరీదు క్రింద రు. 10/—లను సీనియర్ సెక్లర్క్స్, కన్‌స్ట్రక్షన్, ద.మ.రైల్వే, రాజమండ్రి లేక ద. మ. రైల్వే మీద ఏ స్టేషను మాస్టరుకు గాని చెల్లించి పొందిన రశీదును డివిజనల్ ఇంజనీర్ వారి కార్యాలయము, గోదావరి బ్రిడ్జి, దక్షిణ మధ్యరైల్వే, రాజమండ్రి—2, వారికిపై తెలిపిన తేదీన మ:3—00 గంటలోగాదాఖలు పర్చి ఫారము పొందవలెను. (ఈ రుసుము ఎట్టి పరిస్థితులలో నాపు యివ్వరు. టెండరు ఫారములు ఇతరులకు మార్చరాదు.) టెండరు ఫారము ఖరీదుకుగాను ఎటువంటి చెల్లింపులు డివిజనల్ ఇంజనీరు సకారి అంగీకరించరు.

డివిజనల్ ఇంజనీర్,
1 గోదావరి బ్రిడ్జి, రాజమండ్రి.

మత రహితత్వం మన లక్ష్యంకాదు

సచ్చీలాని పెంపొందించే మతం అవసరమని ముఖ్యమంత్రి ఉద్ఘాటన

స్వకీయ విలేకరి తిరుపతి ఫిబ్రవరి 1

భారతదేశంలోని మతాతీత వ్యవస్థకు అర్థం, లక్ష్యం ఏదో ఒకే మతానికో, లేక ఒకేపూజావిధానికో పరిమితం కారాదని మాత్రమే గాని, మతరహితంగా వుండాలని కాదని, కాని దురదృష్టవశాత్తు మతరహితస్థితి ఏర్పడుతున్నదని, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ పేర్కొన్నారు.

తిరుమలపై శృంగేరీ మఠం తిరుమల నివాసం, సత్రపు భవనాలకు నేటి ఉదయం శంకుస్థాపన చేస్తూ, శిలాన్ని నిర్మించి, సత్రప్రవర్తనను; సేవా దృక్పథాన్ని, పెద్దల పట్ల గౌరవాన్ని, క్రమ శిక్షణను గురపేమతాలు అత్యవసరమని, వాటి బోధన జరిగి తీరవలసిందేనని ఆయన ఉద్ఘాటించారు.

సంస్కృత భాష అధ్యయనానికి ప్రభుత్వం ప్రోత్సాహమిస్తున్నదని, విద్యార్థులకు ఉపకార వేతనాలు తదితర ప్రోత్సాహం లభించేస్తున్నదని ఆయన చెప్పారు. శృంగేరీ శారదా పీఠాధిపతి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించి ప్రజలలో ద్వేషం పట్ల, మతంపట్ల విశ్వాసాన్ని పెంపొందించి, తద్వారా మన సంస్కృతి చిరస్థాయి చేసినందుకు ఆయనకు కృతజ్ఞత తెలిపారు.

శంకు స్థాపనోత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ అనంత శయనం అయ్యంగార్ మాట్లాడుతూ ఆది శంకరుల మహాత్మ్యను, బ్రహ్మసూత్రాలకు, ఉపనిషత్తులకు ఆయన చేసిన వ్యాఖ్యల ప్రశక్తిని వివరించారు. దేశవ్యాప్తంగా మఠాలు నెలకొల్పి, నిరీశ్వర వాదులకు వ్యతిరేకంగా దేశ ప్రజలలో దైవం పట్ల, మతం పట్ల విశ్వాసాన్ని పునః స్థాపించేందుకు ఆయన కృషి చేశారని శ్రీ అయ్యంగార్ తెలిపారు.

మతాతీత దృక్పథాని ప్రచారం చేయడానికి శ్రద్ధ వహించడం జరుగుతున్నదే గాని, సత్యం వద, ధర్మంచర అన్న సూత్రాలను ఆచరణలో పెంపొందించడానికి ఆసక్తి చూపబడటం లేదని, ఈ రోజుల్లో అధ్యాపకులకు కూడా ఈ ధర్మాలు తెలియవని ఆయన విమర్శించారు.

ఇంగ్లీషు విషయం ప్రస్తావిస్తూ, విజ్ఞాన శాస్త్ర పురోగతికి, ప్రపంచ సంబంధాలకు, ఆర్థిక ప్రగతికి, రాయబారులకు అత్యవసరమైన ఇంగ్లీషుభాషను అయిచ్ఛిక అధ్యయన విషయంగా చేయాలని, జాతీయ భాష అయిన హిందీని అనుసంధాన భాష చేయాలని ఆయన చెప్పారు. హిందీ ఎక్కువ భాగం సంస్కృతం మీద ఆధారపడి ఉన్నదని, అందువల్ల సంస్కృతం అధ్యయనం తప్పనిసరి చేయడాన్ని తాము బలపరుస్తామని ఆయన తెలిపారు.

అఖిల భారత శంకర సేవా సమితి ఈ భవనాలను ఏర్పాటు చేస్తున్నది.

వేదగానం అనంతరం సేవా సమితి అధ్యక్షుడు సభికులకు, నాయకులకు స్వాగతం పలికారు. శ్రీ బ్రహ్మానందరెడ్డికి, శ్రీ అయ్యంగార్‌కు సన్మాన పత్రాలను, శాలువలను బహూకరించారు.

:o:

గుడివాడలో ఆటో ఎక్చేంజి

ప్రారంభోత్సవం

గుడివాడ, ఫిబ్రవరి 1 :

300 రైళ్లు గల గుడివాడ టెలిఫోన్ ఆటో ఎక్చేంజి స్థానిక డిప్యూటీ కలెక్టర్ శ్రీ ఎం. నారాయణ ఈ సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ కటారి సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

వాణిజ్య మండలి రైసు మిల్లర్ల సంఘం తరపున డివిజనల్ ఇంజనీర్‌కు వినతి పత్రాలు సమర్పిస్తూ చుట్టు ప్రక్కల వున్న టెలిఫోన్ ఎక్చేంజీలను కూడా ఈ యూనిట్‌లో కలపాలని, ఇక్కడనుంచి ఏలూరుకు డైరెక్టు లైను ఇప్పించాలని, ఇప్పుడు లోకల్‌కాల్సు మూడు మాసాలకు 50 నుంచి450 వరకు పెంచాలని కోరారు.

ఎం. ఎల్. ఏ. శ్రీమతి కసూరిదేవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలూ ప్రభుత్వోద్యోగులు ఒకటనే భావంతో కలసి మెలసి తమ తమ సమస్యలను సామరస్యంగా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని చెప్పారు.

డివిజనల్ ఇంజనీర్ టెలిగ్రాఫ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ టెలిఫోన్ సంస్థ ఆధునికంగా అభివృద్ధి చెందినదని, 1, 2 సంవత్సరాలలో గుడివాడకు 8 చానల్ లైన్లు ప్రవేశ పెట్టబడతాయని, దూర ప్రాంతంలో వున్న ఫీల్డ్, సుద్రాను, హైదరాబాదు వగైరా పట్టణాలకు కూడా సకారి మాట్లాడే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు.

తర్వాత టె. రాజబాబయ్య. ఎం. బి. ఎస్. బ్రహ్మానందం కూడా మాట్లాడారు.

సూపర్వయిజర్ టె. ఆగస్టిన్ దుర్యోధన ఏక పాత్రాభినయం చేశారు. సబ్ డివిజనల్ ఆఫీసరు సార్థసారథి సర్వేంజలి 10 లక్షల ఖర్చు అయిందన్నారు. (స్వ. వి.)

:o:

అమలాపురం

ఎస్. జి. వోల రాష్ట్ర సంఘం పిలుపు పురస్కరించుకొని అమలాపురం తాలూకాలోని ఎస్. జి. వోలలో సుమారు 90 మంది తమ పై అధికారులకు నేడు నిరసన పత్రాలు అందజేశారు. ఉద్యోగులు ఎవరికీ జనవరి జీతాలు ఇవ్వలేదు. (స్వ.వి.)

మీరట్‌లో పోలీసు కాల్పులు

ఒకనికి గాయాలు : పట్టణంలో తిరిగి కర్ఫ్యూ విధింపు

మీరట్, ఫిబ్రవరి 1:—మీరట్‌లోని అబ్బముక్బరా ప్రాంతంలో దవుర్జన్య చర్యకు పూనుకున్న గుంపులపై పోలీసులు నేడు కాల్పులు జరపగా ఒక వ్యక్తి గాయపడ్డాడు. అతని పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

నేటి ఉదయం 10 గంటల నుంచి, మధ్యాహ్నం రెండు గంటల వరకు పట్టణంలో కర్ఫ్యూ ఎత్తివేయబడినప్పుడు 18 చోట్ల కత్తిపోట్ల సంఘటనలు జరిగినట్లు తెలియవచ్చింది. ఆ వెంటనే అధికారులు మీరట్ అంతటా కర్ఫ్యూ విధించారు.

:o:

పారాదీప్‌లో 144 వ సెక్షన్

గిరిజనుల అల్లర్ల కారణంగా

హైదరాబాద్, ఫిబ్రవరి 1—పార్వతీపురాన్ని ఆనుకొనివున్న గుమ్మలక్ష్మీపేట గ్రామంలో కొండ జాతులవారు అల్లర్లు సాగిస్తున్న ఫలితంగా, గత ఆదివారంనుంచి పార్వతీపురంలో 144 వ సెక్షన్ అమలు చేయబడింది.

ఈ కొండ జాతులవారు కమ్యూనిస్టు పతాకాలు, గండ్రగొడ్డళ్లు, కర్రలు ధరించి కల్లోలం సృష్టించ బూనుకున్నారని అక్కడ నుంచి నేడు అధికార వార్త అందింది.

సబ్ ఇన్‌స్పెక్టర్ హుటాహుటిని అక్కడకు వెళ్లి రివాల్వర్ చూపి వారిని అడ్డగించారు. అప్పుడు పోలీసు సూపరింటెండెంట్‌కు, సబ్ డివిజనల్ మాజిస్ట్రేటు అక్కడకువచ్చారు. ఆ తర్వాత గిరిజనులు అక్కడనుంచి వెళ్లిపోయారు.

ఈ ప్రాంతంలో ఉద్రిక్త ప్రవర్తిల్లుతున్నది. (యు. ఎస్. ఐ.)



రిపబ్లిక్ దినోత్సవాలలో వివిధ రాష్ట్రాల అభివృద్ధి చిత్రీకరించే శకటాల విన్యాసం జరిగింది.
ఇది ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొన్న "తెలంగాణాలో వరి సాగు" దృశ్యం చిత్రించిన శకటం.

ఎన్. జి. ఓ. ల

సమ్మె పిలుపు ఉపసంహరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 1—ఫిబ్రవరి ఆరవతేదీన సమ్మెకు యిచ్చిన పిలుపును రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల సంయుక్త కార్యాచరణ మండలి నేటి రాత్రి నిర్నిబంధంగా ఉపసంహరించుకొన్నది.

ప్రభుత్వానికి వ్రాసిన నిరసన లేఖలను ఉపసంహరించుకోవలసిందిగా కూడా ఉద్యోగులకు ఈ సంఘం సలహా యిచ్చింది.

:o:

గౌహతి అల్లర్లపై న్యాయ విచారణ

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

షిల్లాంగ్, ఫిబ్రవరి 1—రిపబ్లిక్ దినోత్సవంనాడు గౌహతిలో జరిగిన అల్లర్లు గురించి హైకోర్టు న్యాయమూర్తి చేత న్యాయ దర్యాప్తు జరిపించాలని అస్సాం ప్రభుత్వం నిశ్చయించినట్లు నే డిక్కడ అధికారయుతంగా తెలియవచ్చింది. ఆ న్యాయమూర్తి శ్రీ కె. సి. సేన్ కావచ్చునను కొంటున్నారు.

సంకుచితత్వం నిర్మూలన కృషి

పత్రికలకు ప్రధాని ఇందిరాగాంధి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 :

పరుబాటుతత్వం, రాష్ట్రీయ దురభిమానం, మూఢ విశ్వాసాలు, దౌర్జన్యంపై పోరాటం సాగించడం ద్వారా అసంపూర్తిగా మిగిలిన స్వాతంత్ర్య పోరాటాన్ని కొనసాగించవలసిందనని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు పత్రికలకు విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటు వీధిలో, పార్లమెంటు భవనానికి ఒక ఫర్లాంగు దూరంలో పి.టి.ఐ. ప్రధాన కేంద్రం కొత్త భవనానికి శంకుస్థాపన చేస్తూ, పత్రికల పాత్రపై లోకమాన్య బాల గంగాధర తిలక్, మహాత్మాగాంధి చెప్పిన మాటలను పత్రికలు, పత్రికా విలేకరులు అనుసరిస్తే, భారతీయ పత్రికలూ, ప్రజా స్వామ్యమూ సురక్షితం కాగలవని ఆమె చెప్పారు. పత్రికా స్వాతంత్ర్యానికి అధికారుల నుంచే కాక ఆ వ్యవస్థ నుంచే ప్రమాదం ఏర్పడుతుందని ఆమె అన్నారు.

పత్రికారచయితలు ఆర్థిక, రాజకీయ అధికారం పట్ల అతి గౌరవంతోగాని, వృత్తిశుద్ధిని విస్మరించి ప్రాచుర్యం కోసం ప్రయత్నించడం గాని చేస్తే, పత్రికా స్వాతంత్ర్యం చిక్కులలో పడుతుందని ఆమె హెచ్చరించారు.

వార్త పవిత్రమైనది. వ్యాఖ్య స్వేచ్ఛాయుతమైనదన్న వృత్తికా నానుడి, వార్తలు నిష్పాక్షికంగా ఉండవలసిన అవసరాన్ని నొక్కి చెబుతూన్నదని, వ్యాఖ్యలలో కూడిన వార్తల ప్రచురణ ప్రారంభం కావడంతో ఈ పాత విచక్షణ అదృశ్యమై పోతున్నదని ప్రధాని అన్నారు. వార్తా పత్రికలో సంపాదకీయ ముఖంగా ప్రత్యేకమైన నాదనను అర్థం చేసుకోవచ్చునని, కాని ఒక వార్తా సంస్థ అలా చేయడం సంచిది కాదని ఆమె చెప్పారు.

కంటిని బట్టి దృశ్య స్వరూపం మారుతుంది గనుక, పరిపూర్ణమైన లక్ష్య శుద్ధి అసంభవమని ఆధునికతత్వశాస్త్రం చెబుతున్నదని, కాని జాతి, పార్టీ, వర్గ, వ్యక్తిగత ప్రయోజనాలు వార్తా ప్రసారాన్ని కలుషితం చేయగలవని వార్తాహరుడు గ్రహించ గలిగితే, వార్తా ప్రచురణ మార్గాన్ని అతడు నిర్మలంగా ఉంచ గలడని ఆమె పేర్కొన్నారు.

విభిన్న దృక్పథాలు గల పత్రికలకు వార్తలను అందజేసే వార్తా సంస్థ ఈ అవసరాన్ని తప్పక గుర్తించ గలదని, ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (పి.టి.ఐ) మన ప్రధాన వార్తా సంస్థ అని ఆమె చెప్పారు.

ఈ శంకు స్థాపనోత్సవానికి కాబినెట్ మంత్రులు, పార్లమెంటు సభ్యులు, దౌత్య అధికారులు, పత్రికా రచయితలు, అధికారులు, సాధులు హాజరైనారు. పి. టి. ఐ. భవనం ముందున్న విశాలమైన సచ్ఛిక బయళ్లలో ఈ చిత్రపటం జరిగింది.

ట్రస్ట్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు శ్రీ దేవా శంకర్ దీక్షిత్, జనరల్ మానేజర్ శ్రీ కె. ఎస్. రామచంద్రన్, యితర కార్యకర్తలు, శ్రీమతి గాంధి స్వాగత పెద్దారు.

ఇద్దరు బాలికలు సంస్కృతి సిద్ధాన్నం చేయడంతో ఉత్సవం ప్రారంభమైనట్టు గంట సేపు జరిగింది.

శ్రీ దీక్షిత్ ప్రధాని స్వాగతం పలికి అంతరం, శ్రీమతి గాంధి పంతొమ్మిది గంటలకు పొరలో, జయపరాజ పురాణి తాయి సేకరు.

పి. టి. ఐ. ఢిల్లీ బ్యూరో మేనేజర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం, రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్, జనరల్ ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు పలువురు సందేశాలు పంపారు.

కైరెక్టర్లలో బయట్రెక్ శ్రీ పి. వి. రావు కృతజ్ఞత తెలుపుతూ, పి. టి. ఐ. కన్న కలలో ఒకటి నిజమైనదని నేడిత్తరం బయటపెట్టుచున్నదన్నారు.

ఈ సందర్భంగా పి. టి. ఐ. ఒక పాంపిల్ ప్రచురించింది. తేదీతో నిండుగా ఇది కలిగి ఉంది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు :
ఉ॥ 7, మ॥ 1_50, సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8;
మ॥ 1_30, సా॥ 6, రా॥ 9.]

ఆదివారం, ఫిబ్రవరి 4

హైదరాబాద్—ఎ
(405.4 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 అమర వాణి 7.45 సూక్తి ముక్తావళి 8.30గ్రాంతం సు:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగస్థల 1.40 చిత్రసీమ 2.00 చిత్రసీమ 2.15 బాల విహారం 3.00 "మా వదిన".

సా:—5.55 స్థానిక ప్రకటనలు6.05 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యావసాయిక విషయాలు 7.15 తెలుగుబాట 7.30 లలిత సంగీతం 7.45 పుస్తక సమీక్ష 8.15 ఈ మానవుపాట 8.20 సగరవాణి 8.30 చిత్రసీమ 9.15 ఢిల్లీ నుండి రిలే 9.45 విజయవాడ వరకు 10.40 జనగణమన.

హైదరాబాద్—బి
(283 మీ)

మ:—2.00 చిత్రవద్‌సే 2.20 సుగం సంగీత్.

రా:—8.00 సర్గం 8.30 డి. వి. పలూస్‌కర్ 9.00 సుగం సంగీత్ 10.00 జనగణమన.

విజయవాడ
(357.1 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.52 ఫిన 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 7.45 హిందీ పాటలు 8.30 బొమ్మరిల్లు

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగస్థల 3.00 "మా వదిన"

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 ఉభయ కుశలోభయ 6.45 తెలుగుబాట 6.15 పంటసీమలు 7.45 జనపద గీతాలు 8.00 చిత్ర తరంగిణి 8.15 మాట పురాణ శైలిక్షేత్రము 8.30 రాత్రం 9.15 ఢిల్లీ నుండి రిలే 9.45 నేటి 10.35 జనగణమన.

మద్రాసు—ఎ
(416.7 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.35 అరుణోదయం 6.55 సిన 7.30 చిత్రగానం 8.00 సిద్ధిపై 8.15 రాత్రం 9.15 చిత్రతరంగం 10.30 సుప్రభాతం.

మ:—12.00 రాత్రం 12.30 సూర్యకాంతి 1.00 సిన 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం 2.10 పిల్లలు 3.00 సీరు కోరిన పాటలు 3.30 నాటక 4.30 రాత్రం

సా. 5.30చిత్రగానం6.30సిన,పదోలిన్ 6.45 చిత్రగానం 8.00 రాత్రం 9.30 వార్తా సమీక్షణం 10.30 సిన 11.00 జనగణమన.

పోస్టల్ సంక్షోభం

ఉత్తర కొరియా సహకారం అమెరికా సమ్మతి

వాషింగ్టన్, ఫిబ్రవరి 1— కొరియా యుద్ధ విరమణ సంఘం ద్వారా ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించాలని ఉత్తర కొరియా చేసిన సూచనను అమెరికా నేడు ఆమోదించింది.

రైలు స్టేషనులలో విశ్రాంతి శాలలు

శ్రీ పరిమళ ఘోష్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1 : రైల్వే కేటరింగ్, తదితర సౌకర్యాల పరిశీలనకు, ఏర్పాటయిన పార్లమెంటరీ సంఘం దేశంలో భారీయెత్తున రైలుస్టేషనులలో ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుచేయవలసిందిగా భారత ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నది. రైల్వే కేటరింగు సర్వీసులనుసమ్ స్వయం చేయాలనికూడా ఈ సంఘం ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. సంఘం అధ్యక్షులు, రైల్వే సహాయమంత్రి అయిన శ్రీ పరిమళఘోష్ విలేకరుల గోష్ఠిలో పై విధంగా తెలియజేశారు.

స్టేషనులలో కేటరింగ్ సర్వీసులు (భోజనం, తినుబండారాల సప్లయి) ప్రస్తుతం నడుస్తున్న తీరు సంతృప్తిజనకంగా ఉన్నదని సంఘం అభిప్రాయపడిందనీ, కేటరింగ్ సర్వీసు విస్తృతం చేయటంకంటె, సమన్వయం చేయటం ప్రధానంగా ఎంచి ఆ విధంగా సంఘం ఆలోచిస్తున్నదని శ్రీ పరిమళఘోష్ పేర్కొన్నారు. తొలిసారిగా, రైల్వేలకు కేటరింగు సర్వీసుద్వారా రు. 1 లక్ష లాభం వస్తున్నదని ఆయన వెల్లడించారు.

క్రింది తరగతి ప్రయాణికుల విశ్రాంతి గదులు సరిగా ఉండటంలేదని అనేకచోట్ల ప్రజలు ఫిర్యాదుచేశారనీ, విశ్రాంతి గదులను అధిక సంఖ్యలో ఏర్పాటుచేయటమేకాక, వాటిని సక్రమంగా ఉంచటంలో శ్రద్ధవహించేట్టు చూడాలనీ ప్రజలు విజ్ఞప్తిచేశారని ఆయన అన్నారు.

సంఘంలోని ఇతర సభ్యులుకూడా విలేకరుల గోష్ఠిలో హాజరైనారు. ఈ సంఘములో ముగ్గురు పార్లమెంటు సభ్యులు ఉన్నారు.

దక్షిణాఫ్రికా బహిష్కరణయత్నం

వాణిజ్యమహాసభలో విఫలం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—ద్వితీయ సమితి వాణిజ్య, అభివృద్ధి మహాసభనుంచి దక్షిణాఫ్రికాను బహిష్కరించడానికి నే డిక్కడ ప్రారంభమైన మహాసభ విస్తృత సమావేశంలో విఫలయత్నం జరిగింది.

అయితే ఈసమస్య మహాసభతదుపరిదశలో ప్రస్తావనకు తిరిగి రాగం దనుకొంటున్నారు.

ఉగాండా ప్రతినిధి శ్రీ డబ్ల్యు. డబ్ల్యు. జిలేమా లేవి దక్షిణాఫ్రికా హాజరు పట్ల అభ్యంతరం తెలిపారు. దక్షిణాఫ్రికా సమస్య తేలేవరకు మహాసభ అధ్యక్షుని ఎన్నికను వాయిదా వేయాలని ఆయన కోరారు.

దానిపై మహాసభ కార్యదర్శి శ్రీ పాల్ కోడన్ లేవి ద్వితీయ మహాసభనుంచి దక్షిణాఫ్రికానుగాని, మరే ఇతర సభ్యదేశాన్నిగాని బహిష్కరించే అధికారం మహాసభకు లేదని సమితి న్యాయ బృందం పేర్కొన్నట్లు తెలిపారు.

ఈ మహాసభలో పాల్గొనవలసిందిగా సభ్య దేశాలన్నింటికి విజ్ఞప్తి చేస్తూ సమితి సర్వ ప్రతినిధి సభ తీర్మానం చేసి వున్నందువల్ల సభ్య దేశాలను బహిష్కరించ వీలులేదని ఆయన చెప్పారు.

సమితి ఇదివరలో ఆమోదించిన తీర్మానాలలో దక్షిణాఫ్రికాతో వాణిజ్యం, ఆర్థిక సహాయం కార్యక్రమాలపై ఆంక్షలు విధించాలని కోరడం మాత్రమే జరిగిందన్నారు.

సమితి న్యాయ సలహా బృందం రేపు ఢిల్లీ చేరుకుంటుందని వారు పరిస్థితిని విశదీకరించగలరని మహాసభ ఇదివరకటి అధ్యక్షులు శ్రీ కైసోనీ చెప్పారు.

:o:

వార్తలపై సెన్సార్

ద. వియత్నాం ప్రభుత్వం ప్రకటన

సైగాన్, ఫిబ్రవరి 12—దక్షిణ వియత్నాంలో నేటి రాత్రి పత్రికలకు పంపే వార్తలపై సెన్సార్ షిప్‌ను విధించారు.

ప్రధాని గుయెన్‌వాన్‌లాన్ ఈ చర్యను ప్రకటిస్తూ సైగాన్‌లో రేపు 24 గంటల పాటు కర్ఫ్యూ వుంటుందన్నారు. ప్రజలు ఇళ్లలోనే వుండాలని కోరారు.

ఇదిలా వుండగా సైగాన్‌లోకి వచ్చాయని చెప్పబడుతున్న అయిదు బెటాలియన్ల వీట్‌కాంగ్ దళాల దాడులను ఎదుర్కోడానికి ప్రభుత్వ దళాలు సిద్ధంగా వున్నాయి. తూర్పాధిన్ రాష్ట్రంలోని పూలాన్ పట్టణ అధిపత్యం వీట్‌కాంగ్ పాక్షగతమైనది. హ్యూనగరంలో పాక్షికంగా వీట్‌కాంగ్ ఆధిపత్యం నెలకొన్నది.

హనోయ్‌పై బాంబింగ్ నిలిపివేత : జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 1— దురాక్రమణను శీఘ్రతరం చేయబోమని శత్రువు సూచించే వరకు ఉత్తరవియత్నాంపై బాంబింగ్‌ను అమెరికా నిలుపబోదని జాన్సన్ నే డిక్కడ ప్రకటించారు.

:o:

జనసంబంధ, శ్రామిక మంత్రి శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ 3 వ తేదీన నిజామాబాద్ వెడతారు. ఆ సాయంకాలం అక్కడ హిందీ మార్వాడీ పారిచరణ హైస్కూలు రజతోత్సవాలను ప్రారంభంచేసి ఆ రాత్రికే తిరిగి హైదరాబాద్ చేరుకొంటారు.

ఆంధ్రలో పలుచోట్ల రైళ్ళు నిలిపివేత

హిందీ వ్యతిరేక ప్రదర్శకుల చర్య

హైదరాబాదు, ఫిబ్రవరి 1: హిందీకి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి ప్రదర్శకులు ఆంధ్రలో పలుచోట్ల నిన్న రైళ్ళను అటకాయించినట్లు, నేటి రాత్రి ఇక్కడకు వార్తలు అందాయి.

పోలీసులు బోక్యం చేసుకుని, విద్యార్థులను చెల్లాచెదురుచేసి, రైళ్లను ముందుకు పోనిచ్చారు.

గుంటూరు జిల్లాలోని ఒంగోలులో 12 మంది విద్యార్థులను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

కడపజిల్లాలోని కొండాపురం వద్ద నెల్లూరు జిల్లాలోని దామర్లచెరువువద్ద విద్యార్థులు సిగ్నల్ రీగెలన త్రెంచివేసి, సిగ్నల్ లైట్లను బద్దలు కొట్టారు.

విశాఖ జిల్లాలోని సీతానగరంలోను, శ్రీకాకుళం జిల్లాలోని లక్కుబాలవలసలోను విద్యార్థులు పిలుపు పురస్కరించుకొని జనవరి 30, 31 తేదీలలో హర్తాల్ జరిపారు.

ఇదిలా వుండగా ఫిబ్రవరి 12 వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డికి, శాసన సభ్యులకు భాషా సమస్యపై వెనాహరంలు సమర్పించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు నిర్ణయించారు.

కొందరు హిందీ వ్యతిరేక ప్రదర్శకులు నిన్న శ్రీకాకుళం రోడ్డు స్టేషన్‌వద్ద మద్రాసు—అప్పర్ మెయిల్‌ను 80 నిముషాలు సేపు నిలిపివేశారు. ప్రదర్శకులు స్టేషన్లపై అడ్డుపెట్టారు. హెడ్ సైన్లను, కపులింగ్‌లను తొలగించివేశారు.

నవుసడావద్ద కూడా మద్రాసు—అప్పర్ జనతాను నిలిపివేశారు.

బందరులో విద్యార్థుల సమ్మె

బందరు, ఫిబ్రవరి1—నెడిక్కడ హిందూ కాలేజీ విద్యార్థులు ఎవరూ హాజరు కానందున కాలేజీ నిర్మానుష్యంగా వుంది. ఆచరణలో అధ్యాపకులు పనుర్లు చెప్పుకుంటున్నారు. ఈ రాకేజీలో విద్యార్థులు హిందీకి వ్యతిరేకంగా ఈ సమ్మె చేస్తున్నారని చెప్పుతున్నారు. అయితే

త్రివేండ్రంలో ప్రధానికి ఘనస్వాగతం

తిరువేంద్రం, ఫిబ్రవరి 2 — కేరళలో అతివాద కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన నడ్డ పక్ష ఐక్యసంఘటన ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలిసారిగా నేడు ఇక్కడకు వచ్చిన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి తిరువేంద్రం పుగ్రజనులు ఘనస్వాగత మిచ్చారు.

విమానాశ్రయం నుంచి పట్టణంలోకి గల ఎనిమిది కిలోమీటర్లు దారి పొడవునా జనం బారులుతీరి నిల్చుని, తమ హర్షధ్వనాలతో, మార్క్సిస్టు వాలంటీర్ల కేకలను పూర్తిగా ముంచివేశారు.

"ఇందిర మా ఆశాజ్యోతి," "దేశభక్తులారా మేల్కొనండి," "దేశద్రోహులు నశించాలి" మున్నగు నినాదాలు వ్రాసిన అట్టలను కాంగ్రెస్ మద్దతుదారులు పట్టుకొని ఉన్నారు.

ఈ సందర్భంగా పేర్కొనదగిన ప్రత్యేక విషయం మ్యూజియంలోట్టు, కంటోన్మెంట్, నచివాలయం, వల్లక్కడు, ఈస్పోర్టల వద్ద అతివాద కమ్యూనిస్టుల మద్దతుదార్లు అసంఖ్యాకంగా చేరడం. వీరి చేతులలోని అట్టలపై "ఇందిరా గాంధి, కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వ పీడితులను చూడండి", 'అహార ధాన్యాలను రాజకీయ ఆయుధంగా ఉపయోగించవద్దు", "ప్రంటు ప్రభుత్వం జిందాబాద్" నినాదాలు ఉన్నాయి.

రాజభవన్‌కు ప్రధానమంత్రి 20 నిమిషాలలో చేరవలసి ఉండగా త్రోవలో మండల కాంగ్రెస్ సంఘాల సన్మానాలు అందుకొనడానికి ఆమె కనీసం అరుగంటన్నర అయినా ఆగవలసి వచ్చింది. అందువల్ల అంతకు రెట్టింపువ్యవధి పట్టింది. కాంగ్రెస్‌వారు 19 అర్జీలను పెట్టగా, రాష్ట్ర ప్రభుత్వం 12 అర్జీలను కట్టించింది.

ప్రధానమంత్రి రాజ భవన్ చేరుకోగానే రాష్ట్ర మంత్రులు ఆమెను కలుసుకున్నారు.

——:o:——

భద్రాద్రి దేవస్థానంలో గరుడాలయ ప్రతిష్ఠ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 31:—శ్రీరామనవమి వర్షదినాన భద్రాచలంలో బ్రహ్మోత్సవం సందర్భంగా లక్షల సంఖ్యలో యాత్రికులు రాగలరని భావిస్తున్నారు.

శ్రీ రామాలయం నిర్వహణాధికారులు నూతనంగా నిర్మించిన గర్భగుడిపాలో గర్భాలయ సుదర్శన చక్ర ప్రతిష్ఠ మార్చి 21వ తేదీన జరిపించుటకు సంకల్పించారు.

దౌర్జన్య చర్యలతో విధానాలు మారవు

పైపై చ్ఛ ప్రజాస్వామ్యానికి చెరుపని దేశీయాంగమంత్రి హెచ్చరిక

ఉదయపూర్, ఫిబ్రవరి 2: సమస్యలను పరిష్కరించుకొనటానికి దౌర్జన్య పద్ధతులను అవలంబిస్తే ప్రజాస్వామ్యం దెబ్బతింటుందని దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిచ్చట హెచ్చరించారు.

ఉత్తర ప్రాంతీయ మండలి 10 వ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ, శ్రీ చవాన్ ప్రజాస్వామ్యాన్ని గట్టిగా విశ్వసించి, దానిని పరిరక్షించటానికి ప్రతివారు పూనుకొనాలని అన్నారు.

శాసనసభలలోనూ, పార్లమెంటులోనూ — నిండా పరిశీలన జరిగిన అనంతరం ఆమోదింపబడిన విధానాలు బంప్రయోగంద్వారా మార్పు చేయవచ్చునని కొందరు భావిస్తున్నారు. ఈ భావాన్ని తొలగించటానికి ప్రభుత్వం చేసే కృషిలో ప్రతివారూ సహకరించాలని శ్రీ చవాన్ విజ్ఞప్తి చేశారు.

ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు జాతీయ సమైక్యతను కోరేవారికి ఎంతో బాధాకరంగా వున్నాయి. భాషాసమస్యపేరిట ఎన్నో దుర్వర్తనాలు జరిగాయి. అయితే యిటువంటి అసహ్యకర పరిస్థితి ఉత్తర భారతదేశంలో ఏర్పడకపోవటం హర్షనీయం అని దేశీయాంగమంత్రి అన్నారు.

భారత్‌వంటి విశాల దేశంలో సమైక్యతను సాధించటానికి వోర్పు, సహనం, నడుచుకోవ్వే దోరణి చాలా అవసరం. పార్లమెంటరీ వ్యవస్థకల దేశంలో సమస్యల పరిష్కారానికి చర్చలే అతిముఖ్యం అని శ్రీ చవాన్ అన్నారు.

మతసామరస్యాన్ని రక్షించటానికి నైతిక శక్తిని రిగా సమీకరించాలి. గతఆగస్టునుండి దేశంలో జరిగిన మతపరమైన అల్లరులపై విచారణ జరపటానికి ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది. మతవాదులను ఎదుర్కొనటానికి సరిపోనా యంత్రాంగం పటిష్ఠం చేయాలని శ్రీ చవాన్ అన్నారు.

——:o:——

న్యూఢిల్లీ, జనవరి 31 : లఘుపరిశ్రమలు చిన్న పెట్టుబడి వ్యాపారాభివృద్ధి చేయడానికి, ఉద్యోగాలు కల్పించడానికి, ఎంతో ఉపయుక్తమైన పాత్రను కలిగి ఉన్నాయని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌ఆలీ అహమ్మద్ నొక్కి వక్కాణించారు.

విశాఖలో హిందీ వ్యతిరేక ఉద్యమం ఉధృతి

విద్యార్థులచే సుకు నిప్పు: వాల్టేర్ స్టేషన్ వద్ద గలభా

విశాఖపట్నం, ఫిబ్రవరి 2 : విశాఖపట్నంలో విద్యార్థులు కొనసాగిస్తున్న హిందీ వ్యతిరేక ఉద్యమం ఉధృతమై, ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులు నిన్నరాత్రి ఒక ప్రభుత్వ రవాణా బస్సుకు నిప్పుపెట్టారు.

ఈ సంఘటన ఇంజనీరింగ్ కాలేజి సమీపంలోని నక్కవానిపాలెంవద్ద జరిగింది.

జిల్లా కలెక్టర్ శ్రీ శివరామ్, పోలీసు అధికారులు మెడికల్ కాలేజిలోకి ప్రవేశించి సుమారు వెయ్యిమంది విద్యార్థులకు సచ్చజెప్పడానికి ఎంతో వోర్పులో కృషిచేశారు.

మెడికల్ కాలేజికి వెళ్లిన రాష్ట్ర ప్రజారోగ్యశాఖమంత్రిమంచి అధికారభాషా చట్టం సమస్యపై పోలీసు పొందడానికి వెయ్యిమంది విద్యార్థులు వెళ్లారు.

ఆంధ్ర మెడికల్ కాలేజీలో పూర్వ విద్యార్థుల దినోత్సవానికి అధ్యక్షతవహించేందుకు మంత్రి వెళ్లారు. అప్పుడు ఆ కాలేజికి సంబంధించిన సందలాది విద్యార్థులు లోపలికి ప్రవేశించారు. వెంటనే జిల్లా కలెక్టర్ శ్రీ శివరామ్, పోలీసు సూపరింటెండెంట్ పి. శరణ్యన్‌లు విద్యార్థులకు సచ్చజెప్పి శాంతియుతముగా సంపివేసిన తర్వాత, మంత్రి శ్రీ నరసింహారావుకూడా సర్క్యూట్ హౌస్‌కు రమ్మని వెళ్లారు.

పూర్వ విద్యార్థుల దినోత్సవానికి హాజరవడానికి వచ్చిన స్త్రీలు, పిల్లలను వెనక గేటు నుంచి సంపించి వేశారు.

ఇదివరకుండగా నానికా రక్షణ కేటెన్సుపై చిన్న గందరగోళం జరిగింది. వీరు ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొని నిన్ననే తిరిగి వచ్చారు. వారి రిస్టిక్షన్‌లోదిగి ఇంకా సామాన్లు దించకోలేదు. 'తెలుగు వద్దంటే' అంటూ వీరిలో కొందరు నానికా కేటెన్సు నినాదాలు చేశారన్న వార్త యూనివర్శిటీ హాస్టల్‌లో ఉన్న విద్యార్థులకు చేరింది. వెంటనే యూనివర్శిటీ విద్యార్థులు పందల సంఖ్యలో వాల్టేర్ స్టేషనుకు వెళ్లి నానికా కేటెన్సును చుట్టుముట్టారు.

"హిందీ వద్దంటే" నినాదాలు చేయువారిని పట్టుబట్టారు. ఈ లోపుగా సారీలు, బాయింట్ కలెక్టర్ స్టేషన్‌కువచ్చి, యూనివర్శిటీ విద్యార్థుల అభిప్రాయమేమిటని, నానికా కేటెన్సులో "తెలుగు భాష నశించాలి" అనే నినాదాలు చేయుంది విద్యార్థులందరినీ శాంతియుతంగా వంపివేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ అధికారులు నేటి సంఘటనపై సమావేశమై నిష్పక్షపాతమైన చర్యలకై నిర్ణయాలు తీసుకోగలరని తెలుస్తుంది. (స్వ.వి.)

కాకినాడలో స్వతంత్ర యూత్ ఫోరం

కాకినాడ, జనవరి 30—స్వతంత్ర పార్టీ యూత్‌ఫోరమ్ ఈనెల21న శ్రీ పైడాపెంకట నారాయణ, (ఎం. ఎస్. సి.) అధ్యక్షతన సమావేశమయి 1968 మార్చి నెలలో కాకినాడలో ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర యూత్ ఫోరమ్ జరుపుటకు అనుమతించవలసినదిగా రాష్ట్ర పార్టీ కార్యవర్గమును కోరుతూ తీర్మానించారు. మహాసభ ఏర్పాట్లు గావించుటకు శ్రీయుతులు ఎం. వి. శాస్త్రి, ఎ. ఎ. చౌదరి పైడా వెంకటనారాయణ, డాక్టర్ జె. ఎస్ రామారావు, జి. వి. ఎస్. రాజు, వి. ఎస్. శర్మ, సి. హెచ్. కామేశ్వరరావుగార్లను ఆర్గనైజింగు మిషనర్‌గా నియమించారు. (స్వ.వి.)

యం పి. విధాయక్ దళ్ నుంచి క్రాంతి దళ్ ఉపసంహరణ?

అల్వా, ఫిబ్రవరి 1:—ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయక్ దల్ నాయకత్వానికి శ్రీ చరణ్‌సింగ్ రాజీనామా యివ్వడం, దల్‌నుంచి తన సంహరించుకుంటానని భారతీయక్రాంతి దల్ ప్రకటించడం జరగడంతో సంయుక్త విధాయక్‌దల్ ప్రభుత్వం పతనం కావడం అని వార్యమేనని యిక్కడ భావించబడుతున్నది.

భారతీయ క్రాంతిదల్ కార్య నిర్వాహక వర్గం, శాసన సభాపక్షం నేటిరాత్రి ఎక్కడా సమావేశమై, సంయుక్త విధాయక్ దల్ కొత్త నాయకుడుగా ఎన్నుకునే అభిప్రాయం కలదని నిర్ణయించినట్లు, క్రాంతిదల్ శాసన సభాపక్షం ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ బహదూర్ చెప్పారు. (యు. ఎన్. ఐ)

హైదరాబాద్, జనవరి 29—పోలీస్ డిప్టీ సూపరింటెండెంటు జి.పి. పద్మారెడ్డి, తాండూరు తాలూకా, హోంగార్డు కమాండెంట్‌గా రాష్ట్రానికి నియమితులయారు.

తరిమెల నాగిరెడ్డి సూపరింటెండెంటు శ్రీ పి. వెంకటరమణారెడ్డి, తాండూరుకంగా, నిజామాబాద్‌లో, హోంగార్డు కమాండెంటుగా నియమితులయారు. పర్యవేక్షణ శాఖ అసిస్టెంటు కమిషనర్ శ్రీ ఎ. ఎ. సూర్యారావు తాండూరుకంగా డెప్యూటీ కమిషనర్‌గా ప్రమోటు చేయబడ్డారు.

హైదరాబాదులో శునక ప్రదర్శన

విజేతలకు శ్రీ జె. వి. నరసింగరావుచే బహుమతి ప్రదానం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31 : అఖిలభారత హిర్రిశామిక ప్రదర్శన ఆధ్వర్యంలో నిర్వహించబడిన "శునక ప్రదర్శన"లో విజేతలకు కమ్యూనికేషన్‌ల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు బహుమతులు పంచిపెట్టారు.

ఈ సంవత్సరం ఆల్సేషియన్స్, స్పానియెల్సు,,సొమెరేనియన్స్, ఆల్సన్స్, లిట్టర్స్, గోల్డెన్‌రిట్రీవర్సు, లాబ్రడోర్స్ మొదలైన 24 వేర్వేరు జాతులకు చెందిన 24 శునకాలు ప్రదర్శించబడినవి.

సుమారు 60 మంది యజమానులకు బహుమతులు లభించినవి.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు చెందిన శ్రీ పి. కురేసులు శునకం "బాక్సర్" ప్రదర్శనలో అత్యుత్తమమైన శునకంగా నిర్ణయించబడి, దానికి శ్రీమతి లమ్మి నాబాయ్ ఛాగే రోలింగ్ కప్పు లభించింది.

ఉత్తమ మగకుక్కగా దానికి ప్రిన్స్ ఆఫ్ వీరార్ రోలింగ్ షిల్డుకూడా లభించింది. "పానీ బ్రీడ్" అయినందుకు అదే శునకానికి మరొక రోలింగ్ షిల్డుకూడా లభించింది.

శునక ప్రదర్శన సంఘం అధ్యక్షుడు డాక్టర్ సి. కృష్ణారావు, సభ్యులకు స్వాగతం చెప్పారు. కస్టీనరు శ్రీ అహమ్మదుద్దీన్, ఈ ప్రదర్శన గురించి క్లుప్తమైన నివేదిక సమర్పించారు.

ఎగ్జిబిషన్ కమిటీ కార్యదర్శి శ్రీ కె.సుదర్శన్ వందనసమర్పణ చేశారు.

——:o:——

దేశంలో ఇంగ్లీషుకు ప్రాధాన్యం

గోపాలరెడ్డి ప్రకటన

హైదరాబాదు, జనవరి 31:—స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచీ ఇంగ్లీషు భాషను ఉపయోగించే ప్రజలు ఎక్కువయ్యారనీ,అందువల్ల యీ భాష ఎప్పుడూ ప్రజాదరణనుకోలేదనీ ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బి. గోపాలరెడ్డి నేడిక్కడ అన్నారు.

కేంద్ర ఇంగ్లీషు లాయమన సంస్థలో పని చేసే సిబ్బందిని, దానిలో పాల్గొనే వారిని ఉద్దేశించి శ్రీ గోపాలరెడ్డి మాట్లాడుతూ, ఇంగ్లీషుకు ద్వితీయ స్థానం ఇచ్చే వీలులేదన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో ఇంగ్లీషును బచ్చిక పెట్టడం చేసినప్పటికీ, ఇంగ్లీషు మీడియం ప్రయివేట్ పాటశాలలలోను పబ్లిక్ స్కూల్స్‌లోను పిల్లలను చేర్చడం పట్టలేదు, ఇంగ్లీషులో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో చేరడం పట్టలేదు వ్యామోహం తగ్గలేదన్నారు.

ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకొనడానికి వీలుగా భారతీయ భాషలు అభివృద్ధి చెందాలంటూ, ఏ దేశమూ ఏకాకిగా బ్రతకలేదనీ, అందువల్ల ఎవరూ హిందీకి వ్యతిరేకతనువ్యక్తం చేయవలసిన అవసరం లేదనీ ఆయన అన్నారు.

——:o:——

భారత్‌లో ముస్లింల సేచ్ఛా ప్రతిపత్తి

ఆరబ్ ముస్లింమతి నాయకుని ప్రశంస

బొంబాయి, ఫిబ్రవరి 1 : సమైక్య అరబ్ రిపబ్లిక్ ముస్లిం మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మదు వెస్సెర్ తాను భారతదేశం వెళ్లినప్పుడల్లా అక్కడి ముస్లింలు పూర్తి మత స్వేచ్ఛను, సకల సౌకర్యాలను పొంది ఉన్నారన్నది గ్రహించామని ప్రకటించారు.

దావూదియా బోరా తెగ మతాధిపతి ఏరి గౌరవార్థం ఇచ్చిన విందులో వారు భారత్ దేశంలో అల్ప సంఖ్యాకులకుగల స్వేచ్ఛా ప్రతిపత్తిని ప్రశంసించారు. శ్రీ మహమ్మద్ మరి నలుగురు ప్రతినిధులు భారత్‌లోని హైదరాబాద్, అస్సాం, ఆలీఘర్ మున్నగు ప్రాంతాలను సందర్శించారు.

హైదరాబాదులో ఓటర్ల వారోత్సవం

4 నుంచి 11 వరకు నిర్వహణ: గోరా ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 2: ఖైరతాబాద్ గాంధి భవన్ ఆవరణలో ఈ నెల 4 నుండి 11వ తేదీ వరకు ఓటర్ల వారోత్సవం జరుపబడుతుందని, పార్టి రహిత ప్రజాస్వామ్యం గురించి విచారం చేసేందుకు ఓటర్లలో ప్రత్యేక శిక్షణ ఏర్పాటు అవుతుందని ఆంధ్రసర్వోదయ నాయకుడు శ్రీ గోపరాజు రామచంద్రరావు(గోరా) నేడిక్కడ జరిపిన పత్రికాగోష్ఠిలో చెప్పారు.

పార్టీ ప్రాతిపదికగాగల ప్రభుత్వాలంటేనే ప్రజలు ప్రాతిపదికగా వుండే పరిపాలన నెలకొనడం అవసరమని ఆయన అన్నారు.

రాజకీయ పార్టీలు నేత సంర్దేపన కార్యక్రమంలో ప్రజలు నిమగ్నులు కావడానికి లోద్దడేందుకు బదులు వారిని వీలయినీ సంఘటనలకు తలుపడే పాత్ర వహిస్తున్నవని గోరా నిర్ణయించారు.

ఇలు నంటి రాజకీయ పార్టీలు వుండాలని భారత రాజ్యాంగంలో నిక్కడా పేర్కొనబడలేదని, ఇట్టి పార్టీలు మన రాజకీయ రంగంలోకి దొడ్డి రోనుండా ప్రజేందాయని, ప్రజలు కృతనిశ్చయులైతే వాటిని రాలగించ వచ్చునని ఆయన అన్నారు.

ఏక జనావళిలోగల ఆనేక లోపాల నివారణకు పార్టీ రహిత ప్రజాస్వామ్యమే శరణ్యమన్నారు.

110 సైకిళ్లదొంగకు 110వారాల కఠినశిక్ష

రాజమండ్రి, ఫిబ్రవరి 1 : రాజమండ్రిలోని 3 వ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ కృష్ణ మోహనరావు మొన్న 30 వ తేదీన 110 సైకిళ్లు దొంగిలించిన నేరానికి తమవద్ద విచారణకు తేబడిన బలంపూడి సత్యనారాయణ అనే ఆరితేరిన సైకిళ్ల దొంగకు 110 వారాల కఠిన జైలుశిక్ష విధిస్తూ తీర్పు యిచ్చారు.

ఈ ముద్దాయి 17 డిశంబరు 1967 తేదీన రాజమండ్రి టవున్ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ వాడ్రేవు రామచంద్రుడువే అరెస్టుచేయబడి దరిమిలా దర్యాప్తులో యీతడు దొంగిలించిన 112 సైకిళ్లు రూ. 23000 లు విలువగలవి వేర్వేరు గ్రామాలలో రాజమండ్రి—పెద్దాపురం తాలూకాలలో స్వాధీనపరుచుకోబడినవి. (స్వ.వి.)

విశాఖలో మరో ఎరువుల ఫ్యాక్టరీ

అమెరికా సంస్థ యోచన: నిపుణుల బృందం చేసే స్థల పరిశీలన

విశాఖపట్నం, ఫిబ్రవరి 2: "అంతర్జాతీయ ఎరువుల సంస్థ" (అమెరికాలోని ఎరువుల ఎగుమతి, దిగుమతి సంస్థ), ఉపాధ్యక్షుడు శ్రీ అల్బర్టోగి నాయకత్వానగల నిపుణుల బృందం మనదేశంలో ప్రైవేట్ రంగంలో రెండు ఎరువుల కర్మాగారాలను స్థాపించే వుద్దేశ్యంతో స్థలపరిశీలనకు ఇక్కడకు వచ్చింది.

విశాఖలోని "కోరమాండల్ ఫెర్టిలైజర్స్" వున్నప్రాంతంలోనే తాముకూడా ఒక కర్మాగారం స్థాపించాలని ఈ బృందం సభ్యులు అభిప్రాయ పడుతున్నారు.

ఈ సంస్థ నెలకొల్పదలచిన ఎరువుల కర్మాగారానికి 20కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ప్రథమదశలో ఈ కర్మాగారం దిగుమతి చేసుకున్న అమోనియా, ఫాస్ఫారిక్ యాసిడ్‌లతో ఎరువులు తయారుచేస్తుంది. రెండవ దశలో స్థానికంగా లభించే అమోనియా, ఫాస్ఫారిక్ యాసిడ్‌లనే వినియోగిస్తారు.

జిల్లాజాయింట్ కలెక్టర్ శ్రీయుగంధర్ ఈ నిపుణుల బృందాన్ని వెంటబెట్టుకుని వివిధ స్థలాలు చూపించారు.

రసాయన ఎరువుల కర్మాగార స్థాపనకు విశాఖపట్నం తగిన స్థలమన్న అభిప్రాయం కలిగిందానికి కలిగింది. (స్వ. వి.)

——:o:——

హైదరాబాద్‌లో రచయితలకు సన్మానం

హైదరాబాదు' ఫిబ్రవరి 1: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ ఏకాదశ వార్షికోత్సవ సందర్భాన, ఈ సంవత్సరం విశిష్ట సభ్యులుగా ఎన్నికైన శ్రీయుతులు కోలవెన్ను రామకోటేశ్వరరావు, ముని మాణిక్యం నరసింహారావుగార్లకు, ఉత్తమ రచయిత్రి శ్రీమతి బుర్రా కమలాదేవికి, ఉత్తమ హిందీ రచయిత శ్రీ వారణాసి రామమూర్తి 'రేణు'కు, ఆధునిక తెలుగు సాహిత్యవేత్తలుగా డాక్టర్ దివాకర్ల వేంకటావధాని (సాహిత్య విమర్శ,) దాశరథి (కవిత, కొడవటిగంటి కుటుంబరావు(నవల,) మధురాంతకం రాజారాం (కథనికలు,) గార్లకు సన్మానం జరిగింది.

ఆధునిక తెలుగు సాహిత్యమునకు ప్రతి ఒక్కరికి 1116 రూపాయలు బహుమానం కూడా అందజేయడం జరిగింది. అకాడెమీ నిర్వహించిన తెలుగు పరీక్షలలో ఉత్తీర్ణులైన నలుగురు ముస్లిం విద్యార్థులకు కూడా బహుమానాలు సంధింపబడినవి.

డాక్టర్ వేంకటావధాని విశిష్ట సభ్యుల ప్రశంస చేయగా, శ్రీమతి నాయిని కృష్ణకుమారి, బుర్రా కమలాదేవి ప్రశంసచేశారు. అనంతరం సన్మానితులు ఉచిత రీతిని సమాధానమిచ్చారు.

ప్రారంభంలో అకాడెమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వాగతం పలికారు.

కష్టపడి కృషి చేస్తే విప్లవాత్మక మార్పు

హైదరాబాదులో నందా ఉద్బోధ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1: ప్రజలందరూ సక్రమమార్గంలో సమైక్యంగా కృషి చేస్తేనే సంవత్సరానికి దేశంలో విప్లవాత్మక మైన మార్పులు రాగలవని మాజీ దేశ వ్యవహారాల మంత్రి శ్రీ జి. ఎల్. నందా విశ్వాసం ప్రకటించారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సర్వోదయ మండల్ గాంధి భవన్‌లో మొన్న సాయంత్రం జరిపిన సమావేశానికి శ్రీ నందా అధ్యక్షత వహించారు. యోధుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా నిన్న ప్రపంచ శాంతి దినోత్సవం జరిగింది. అంతకు ముందు జరిగిన ఒక పూరేగింపుకు శ్రీ నందా నాయకత్వం వహించారు.

సమావేశంలో శ్రీ పి. వి. రావు స్వాగతోపన్యాసం చేశారు. శ్రీ ప్రభాకర్‌జీ, శ్రీ జాఫర్ హుస్సేన్‌లు ప్రసంగించారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం జాతీయ జీవితం స్థాయి పడిపోయినట్లు తమ ప్రసంగంలో శ్రీ నందా అన్నారు. ప్రజల జీవన ప్రమాణం పెంపుదలకై ప్రణాళిక బద్ధమైన ప్రగతి సాధించాలని తలపెట్టారు. అయితే అనుకొన్న లక్ష్యాలు సాధింప బడలేదు అని ఆయన అన్నారు.

——:o:——

కాదసి పరిశోధనలో అంతర్జాతీయ సహకారం

భారత్ పాత్రపై ఉథాంట్ ప్రశంస

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 1: అభివృద్ధి చెందుతున్న దేశాలకు అంతరిక్షశాస్త్ర ప్రయోజనాలు లభింపజేసేందుకు అంతర్జాతీయసహకారాన్ని అభివృద్ధి పరచే కృషిలో భారతదేశం, భారతీయశాస్త్రవేత్తలు, డాక్టర్ విక్రమ్‌సారాభాయ్ నాయకత్వాన నిర్వహిస్తున్న పాత్రను సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌నేడు ప్రశంసించారు.

కేరళలోని తుంబావద్దగల రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని అంతర్జాతీయ కేంద్రంగా ఫిబ్రవరి 2వ తేదీన అంకితం చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని పంపిన ఒక సందేశంలో ఉథాంట్ ఈ ప్రస్తావన తెచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉథాంట్ న్యాయంగా పాల్గొన వలసిందిగాని, ఆయన తమ పర్యటన కార్యక్రమాన్ని రద్దుచేసుకొనవలసి వచ్చింది.

వాయిదా చెల్లింపుపై ట్రాన్సిస్టర్

రు. 250 విలువ గల "డాల్" 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టర్ ను నెలకు రు. 25 చెల్లించి, కొను పద్ధతిన్ పొందండి. వేడి మీ ఆర్డరును మాకు పంపండి.

Dollar Corporation (APM)
Post Box 1011, Delhi-6.

మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్

ఎర్‌ఫోర్స్ స్టేషన్, అవడియందలి వివాహితుల నివాసప్రాంతంలో రోడ్డు నిర్మించు మరియు మురుగుకాల్వ పొరుదల ఏర్పాట్లు చేయు పనులకు టెండర్లు జారీచేయుటకై తేది 5 ఫిబ్రవరి 1968 నాటికి మించక చేరునట్లు చీఫ్ ఇంజనీరు, దక్షిణ జోన్, మద్రాసు—9 వారికి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎస్టిమేటు ఖరీదు రు. 6 లక్షలు. ఇతర వివరములకు 31—1—68 తేదీగల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 68?(729)/67.

సిటి సివిల్ కోర్టు, మద్రాస్

O. S. No. 1343 of 1967

వాదులు : కె. వెంగయ్యచెట్టి, సన్ & పి. శ్రీరాములుచెట్టి.

ప్రతివాదులు : 1. మడిపల్లి వెంకయ్యనాయుడు, 2. మడిపల్లి మాలకొండయ్యనాయుడు.

2వ ప్రతివాదికి హోటేలు మడిపల్లి మాలకొండయ్యనాయుడు, వెల్లిప్పగుంటగ్రామం, ఆత్మకూరుతాలూకా, నెల్లూరుజిల్లా.

రు. 3310 మరియు ఖర్చులు రాబట్టుకొనుటకై దాఖలుచేయబడిన పై దావా మద్రాసు III వ అసిస్టెంటు సిటీ సివిల్ కోర్టునందు 16—2—1968 తేదీన ఉదయం 11 గంటలకు విచారణకై వాయిదా వేయబడి ఉన్నది. ఎం.వి. గోపాలకృష్ణం వాదుల తరఫున అడ్వకేటు, మద్రాసు.

మేలు రకమైన "AIC" సేమియా మెషిన్ (పవర్ ఆపరేటెడ్)



వివరాలకు : సుపేంద్ర & కంపెనీ 11, అంగప్పనాయకన్ వీధి, మద్రాసు—1 పో. బాక్సు : 1578 టి.ఎ.ఎ : 24595

ఆంధ్రా ఎన్ జి. ఓల సంఘం ప్రవర్తన

(1 వ పేజీ తరువాయి)

అవలంబించాలనే ఆకాంక్ష వారిలో కనపడటం లేదు" అని శ్రీ ఆమోన్ దుయ్యబట్టారు.

మొత్తంమీద రెండు సంఘాలకు మధ్యన తీవ్రవిరోధాన్ని రాజేసిన చీలిక దోరణి ఇంతలోనే సమసిపోదనే భావాన్ని శ్రీ ఆమోన్ విలేఖరులకు కలుగజేశారు.

రాష్ట్రంలో ఉన్న ఎన్.జి.ఒ.లు యావన్మందికీ సంబంధించిన కొన్ని సమస్యల పరిష్కారానికి అయినా కనీసం మనస్పర్థలు తాత్కాలికంగా విస్మరించి, సమైక్య పోరాటం జరుపవచ్చునుగదా అని ప్రశ్నించగా, ఇందుకు తమకు ఎప్పుడూ అభ్యంతరము లేదనీ, అయితే మామమస్యలపోరాటంలో కార్మికవర్గాలు పాల్గొనటంపట్ల తెలంగాణా ఎన్.జి.ఒ.లు అయిష్టత చూపుతున్నారని శ్రీ ఆమోన్ చెప్పారు. కార్మికవర్గాల అండదండల కొరకు ఎదురుచూచిన అన్ని సందర్భాలలో రాజకీయపార్టీల ప్రభావం ఎన్.జి.ఒ.ల పోరాటంపైన పడిందనీ, ఎన్.జి.ఒ.ల సమస్యలలో రాజకీయ వాదులు జోక్యం సమంజసం కాదని శ్రీ ఆమోన్ చెప్పారు.

నిరుద్యోగులైన ఎన్.జి.ఒ.ల గురించియే గాక మాసాల తరబడి జీతాలు లభించకుండా జీవిస్తున్న వేల మంది ఉపాధ్యాయులలో ఏర్పడిన సంయుక్త కార్యాచరణమండలి చేసిన కృషి శూన్యమని విమర్శించారు. "ఈ విషయంలో ప్రభుత్వాన్ని నామమాత్రానికైనా కదిలించలేకపోయిన నాయకులు తెలంగాణా ఎన్.జి.ఒ.లను సంరక్షిస్తాము అని అనడం హాస్యాస్పదం" అన్నారు.

తన సంఘ సభ్యత్వం 65,000 ఉండగా ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఒ.ల సంఘ బలం 85,000 వరకు ఉన్నదని శ్రీ ఆమోన్ వివరించారు. అయితే ఇది సరికాదని సంయుక్త కార్యాచరణ సంఘంవారు వాదిస్తున్నారు.

ఉద్యోగులనుంచి తొలగించబడినవారిలో అరువందలమందివరకు తమ సంఘ కృషితో తిరిగి ఉపాధిని పొందారని చెబుతూ, మిగిలిన వారికికూడా ఉద్యోగ వసతి కల్పించడానికి, రాష్ట్రములో ఉన్న భారీ పరిశ్రమలలో అవకాశాలు సత్వరం కల్పించాలని వాదించారు. రాష్ట్రంలో నెలకొల్పబడిన కేంద్రప్రభుత్వ పరిశ్రమలలో 75 శాతం ఉద్యోగాలు ఆంధ్రులకు ప్రత్యేకించాలనిఆయన సూచించారు. ఈ విషయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేంద్రానికి వ్రాశారనీ త్వరలోనే ప్రభుత్వ వైఖరి తెలియగలదనీ అన్నారు. మైసూరురాష్ట్రంలో మద్య నిషేధాన్ని రద్దుచేసినట్లు, ఆంధ్రప్రాంతంలోకూడా రద్దుచేస్తే సుమారు రు. 20 కోట్ల ఆదనపు ఆదాయం ప్రభుత్వానికి వస్తుందని, అందువలన బీద ఉద్యోగులను నిరుద్యోగులను చేయవలసివచ్చిన ఆవశ్యకత ఏర్పడదని శ్రీ ఆమోన్ అభ్యర్థించారు.

——:o:——

తెలుగు నాటకసమితి

నూతన సంవత్సర కార్యవర్గం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1 : ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ ఆఫీసుకుచెందిన తెలుగు నాటక సమితి 1968 సంవత్సరానికి యీ క్రిందివారు ఎన్నికయినారు.

శ్రీ టి. రంగాచారి(అకౌంటెంటు జనరల్)—పోషకులు, శ్రీ ఎమ్. వెంకటరావు—అధ్యక్షులు, శ్రీ కె. నాగేశ్వరరావు—ఉపాధ్యక్షులు, శ్రీ ఎమ్. వి. రమణ—కార్యదర్శి, శ్రీ పి. వెంకటేశ్వరరావు—సహాయ కార్యదర్శి, శ్రీ పి. పుల్లయ్య—కోశాధికారి.

కార్యవర్గ సభ్యులు : శ్రీయుతులు ఎన్. ఎన్. ఆర్. కె. కోటేశ్వరరావు, ఆర్. పి. సరసింహం, డి. కె. డేనియల్, ఆర్. శ్రీరామమూర్తి, సి,హెచ్. చాంబర్ లేస్, జి. కృష్ణారెడ్డి, కె. వి. ఎస్. శర్మ.

నరహరిమండలి : అధ్యక్షులు : శ్రీ సి. ఎ. పాలసుబ్రహ్మణ్యం (డెప్యూటీ అకౌంటెంట్

గంటల పంచాంగం

శ్రీ వ్యవంగనామ సం. మాఘ శు. పంచమి : 1968 సం. ఫిబ్రవరి 3 శనివారం. శని: పంచమి : రా. 11.37, ఉ. భా : ప. 3.52, వర్జ్యం : తె. 5.9 మొదలు 1968 సం. ఫి : వరి 4 ఆదివారం. ఆది : షష్ఠి : రా : 1.53, రేవతి : సా. 6.27, శే.వర్జ్యం: 6.25 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
రొనులకు నరి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథము ల కెల్లన్.
సుభాషితము.

శ్రీ వ్యవంగనామ సం. మాఘ శు పంచమి : శనివారం

వాణిజ్య మయ - అభివృద్ధి

ఢిల్లీలో ఐక్య రాజ్య సమితి తాలూకు వాణిజ్య అభివృద్ధి మహాసభ ప్రారంభం అయింది. ఇది దాదాపు ఒక రెండు నెలల పాటు జరుగుతుంది. అయితే హవానా సభలో మొదట ఈ రకమైన మహాసభను ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు అనుకున్న పద్ధతికి 1964 లో ఆ మహాసభను ఏర్పాటు చేసే నాటికి మధ్య నడిచిన కాలంలో ఆ మొదట అనుకున్న లక్ష్యాలు, ధ్యేయాలు చాలా మారాయి. అదే విధంగా 1964 లో జరిగిన మొదటి మహాసభకు ఇప్పుడు ఈ రెండవ మహాసభ నాటికి గూడా ప్రపంచంలో రాజకీయ పరిస్థితులలోనే గాక, ఆర్థిక పరిస్థితులలోగూడా మార్పువచ్చింది.

ఈ విషయాన్ని ఇట్లా అని చెప్పకపోయినా, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈమహాసభ ద్వితీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ కొన్ని ముఖ్య విషయాలను చెప్పారు. ప్రపంచంలో సంపన్న దేశాలు, పర్వమాన దేశాలమధ్య అంతరం పెరిగిపోతున్నదని, ఈ అంతరం తగ్గకపోతే ప్రపంచంలో నానా గోల జరిగి పోగలదని గూడా ఆమె హెచ్చరించారు.

అయితే ప్రపంచంలో ఈ అంతరం పెరిగిపోవడానికి సంపన్న దేశాలు సరిగ్గా సహాయాన్ని చేకూర్చలేక పోవడం ఒక్కటే కారణమా? అన్న విషయాన్ని ఇప్పుడు ఇప్పట చర్చిస్తూరేమో తెలియదుగాని, అల్జీర్స్‌లో జరిగిన సన్నాహ సమావేశంలో మాత్రం ఇటువంటి విషయం పెద్దగా చర్చకు రాలేదు.

ఒక విధంగా చూస్తే అసలు ఇప్పుడు వర్ధమాన దేశాలు ఆలోచించుకోవలసిన ముఖ్య విషయం ఇదే. ఇతర దేశాలు సహాయం చెయ్యాలంటే, మన పద్ధతులు ఎట్లా ఉండాలి? ఆ సహాయాన్ని సద్వినియోగం చెయ్యాలంటే మనం అనుసరించవలసిన పద్ధతులు, చెయ్యవలసిన పనులు ఎట్లా ఉంటాయి? ఇప్పట వర్ధమాన దేశాలకు సహాయం సమకూర్చడం అన్న బాధ్యత సంపన్న దేశాలపై ఏ విధంగా ఉన్నదో, ఆ పొందుతున్న సహాయాన్ని అది ఎంత మాత్రంగా ఉన్నప్పటికీ దాన్ని సరియైన ఉపయోగానికి పెట్టడం అన్న బాధ్యత వర్ధమాన దేశాలమీద అదే విధంగా ఉన్నది.

ఇప్పుడు వర్ధమాన దేశాలుగా చెప్పబడుతున్న ప్రపంచంలో అధికసంఖ్యాక దేశాలు, ఆ దేశాల ప్రభుత్వాలు తామే తమకు లభించిన కొద్దిమాత్రపు వనరులనైనా చక్కగా వినియోగం చేసుకున్నట్లు చెప్పగల స్థితిలో ఉన్నాయా? భారత దేశం ఈ వర్ధమాన దేశాలను కనీసం ప్రజాస్వామ్య దేశాలలో పెద్దది- ఈ మన దేశంలో ఆర్థికరంగాన్ని అభివృద్ధి పద్ధతిలో ఎట్లా చక్కగా తీర్చిదిద్దడం జరుగుతున్నది? మనకు సహాయం చేస్తున్న పెద్ద రాజ్యాలలో అమెరికా రష్యాలు రెండూకూడా మన కార్య నిర్వహణ దక్షత ఎట్ల "చిరాకు" చెందుతూ వస్తున్నట్లు చెప్పబడుతున్నది. అభివృద్ధి సాధనకు ముఖ్యమైన రాజకీయస్థిరత్వాన్ని వర్ధమాన దేశాలు సాధించుకోలేకపోతున్నాయి. కొన్ని సందర్భాలలో అభివృద్ధి అభివృద్ధికి ప్రతిబంధకం అవుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు విషయాలను చక్కదిద్దుకోకుండా, అంగా వర్ధమాన దేశాలు తమ బాధ్యతలను తాము సరిగ్గా పాలించుకోకుండా సంపన్న దేశాల బాధ్యతలను గురించి మాత్రమే నొక్కి వక్కాణించడం అంటే విషయాన్ని సగందాచి సగం చెబుతున్నవతుగా ఉంటుంది.

వర్ధమాన దేశాలతో మరి ఇంకొన్ని చిక్కులు కూడా ఉన్నాయి. అభివృద్ధి సమస్యలను అభివృద్ధి సమస్యలుగా గాక, స్థానిక రాజకీయ సమస్యలతో ముడిపెట్టి వ్యవహరిస్తూ ఉండటం అనే లోపం ఒకటి ప్రధానమైనదిగా గోచరిస్తున్నది. అభివృద్ధి సమస్యలకు, రాజకీయాలకు సంబంధం ఉండదని ఎవరూ అనరు గాని, వర్ధమాన దేశాల విషయంలో రాజకీయం ప్రాధాన్యము, అభివృద్ధి ఆనుషంగికమైనవి అవుతున్న ధోరణి గోచరం అవుతున్నది. ఇది ఇట్లా జరగడానికి అనేకమైన కారణాలు వుండవచ్చు. కాని ఆ కారణాలు ఆఅభివృద్ధికి రోహదారులైనప్పుడు ఫలవాలేదు. అభివృద్ధి భంజకాలు అయితే అట్లాంటి సందర్భంలో వానిని గురించి పునరాలోచన చెయ్యవలసి ఉంటుంది.

అల్జీర్స్‌లో జరిగిన సన్నాహ మహాసభలో ఈ వర్ధమాన దేశాల నడుమ ఉన్న అంతర్వైరుధ్యాలు మరికొన్ని బహిర్గతం అయినాయి. అల్జీర్స్ ప్రణాళికను నిర్మాణం చేస్తూ ఉన్న సందర్భంలో కూడా ఆ వైరుధ్యాలు గోచరించాయి. వ్యాపారాది విషయాల దగ్గర గూడా ఈ రాజ్యాలు భౌగోళిక దురభిమానాలను, జాతి దురభిమానాలను విస్మరించలేకపోయిన పద్ధతి అప్పుడు గోచరించింది. ఇందుకు కూడా ఆర్థికమైన విషయాలే కారణం కావచ్చు. నిజంగా వానినే కారణం అని కూడా చెప్పవచ్చు. ఎందుచేతనంటే ఈ దేశాలలో చాలా దేశాలు ఒకే రకమైన సరుకులను ఎగుమతి చేస్తూ ఉంటాయి. ఈ పరిస్థితి ఈ దేశాల మధ్య అంతర్వైరుధ్యాలకు దారి తీస్తున్నది. ఆసియా దేశాలలో ఆసియా దేశాలను తీసుకు చూచినా ఇది గోచరిస్తుంది. కాబట్టి ఈ జరుగుతున్న సభలలో ఈ సంపన్న దేశాల బాధ్యతలను గురించేగాక, నిస్సంపన్న దేశాల మధ్య ఉన్న వైరుధ్యాలను, వానిని సద్దుబాటు చేసుకోగల పద్ధతులను గురించి, లభించిన సహాయం వినియోగంలో జాప్యం, అలసత్వం లేకుండా చేసుకొనే పద్ధతులను గురించి, ఈ అన్నింటికన్నా సొంత బాధ్యతలను గురించి ఆలోచించుకోవలసి ఉంటుంది.

యత్నాంలో తీవ్ర పోరాటం

(1 వ పేజీ తరువాయి)

కూడా 7రిల్లాలు మార్టర్లను ఎక్కువగా ప్రయోగిస్తున్నారు.

సైగాన్ వెలువల గల హవాన్‌సన్ సహ విమానాశ్రయం వద్ద నిన్న రాత్రి, నేడు తెల్లవారు కర పోరాటం జరిగింది. ఈ విమానాశ్రయాన్ని నేడు మూడవరోజు కూడా పోరు నిమిత్తం మూసివేశారు.

ఉత్తరాది హ్యూ వద్ద ప్రభుత్వసైన్యాలు 20 మంది వియత్కాంగ్‌ను చంపాడు.

10,500 నుంది వియత్కాంగ్‌ల వధ

దక్షిణ వియత్నాంలో వివిధ ప్రాంతాలలోను గత నాలుగురోజులలోను జరిగిన కర పోరాటంలో వియత్కాంగ్‌లు, ఉత్తర వియత్నాం సైనికులు కలిసి మొత్తం 10,500 మందికి పైగా చనిపోయారని అమెరికా ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

అమెరికా సైనికులు మొత్తం 281మంది చనిపోగా, వేయి మందికి పైగా గాయపడ్డారు.

అమెరికా, దక్షిణ వియత్నాం ప్రభుత్వాల సైనికులు 917 మంది చనిపోయారు, 2817 మంది గాయపడ్డారు

64 పట్టణాలలో వియత్కాంగ్‌ల విధ్వంసకాండ

టోక్యో: దక్షణ వియత్నాం లోని 32 రాష్ట్రాలలోను గత మూడు రోజులలో 64 పట్టణాలను ధ్వంసం చేసినట్లు వియత్కాంగుకు చెందిన గిలూపోంగ్ ప్రచార సంస్థ ప్రకటించింది.

అమెరికా, దక్షిణవియత్నాంల అదీనంలోని 24 విమానాశ్రయాలపై తమ దళాలు దాడి చేశాయని, దానంగు, నిమలాంగులపై దాడులలో 130 విమానాలను ధ్వంసం చేశారని కూడా పేర్కొన్నారు.

ఎదు పట్టణాలలోని ఐదురేడియో స్టేషన్లపై దాడిచేసి, ఆక్రమించుకున్నట్లు కూడ పేర్కొన్నారు.

"దక్షిణ వియత్నాంలో వియత్కాంగులదే పైచేయనా దక్షిణ ఉత్తర వియత్నాం అధికార దినపత్రిక 'నాన్‌దాన్' ప్రకటించింది.

కమ్యూనిస్టులతో దాడి నిలిచిపోలేదనీ, పైగా పోరాటం మరింత విజృంభిస్తోందనూ ప్రకటన పేర్కొంది.

దక్షిణ వియత్నాం ప్రజలతో డ్వాలుకు పీట్ కాంగ్ విజ్ఞప్తి

హాంకాంగ్, ఫిబ్రవరి 2: దక్షిణ వియత్నాం ప్రభుత్వాన్ని పడగొట్టడానికి చేస్తున్న దాడిలో తమకు సహకారం చేయవలసిందిగా ఆ దేశప్రజలకు వియత్‌కాంగ్ నిన్న రాత్రి విజ్ఞప్తిచేసిందని హనోయి రేడియో ప్రకటించింది.

ఈ సాయుధ విప్లవ సైన్యమందలి దక్షిణ వియత్నాం ప్రజలనుద్దేశించి చేసిన విజ్ఞప్తిలో యీ విధంగా పేర్కొన్నారు:

"ఖ్యాకే ప్రభుత్వాన్ని పడగొట్టాలన్న కృతనిశ్చయంతో మేము ఉన్నామని మీకు తెలియజేస్తున్నాము.

"మా పోరాటం లక్ష్యం దేశానికి స్వాతంత్ర్యాన్ని, శాంతిని, ప్రజాస్వామ్యాన్ని, సౌభాగ్యాన్ని కలుగజేయడం. విప్లవ సైన్యం తన లక్ష్యాన్ని సాధించడానికి అమెరికా కీలుబొమ్మ శక్తులను సమర్థించడంలోను, అమెరికా కీలుబొమ్మ సేనలను అణచివేయడంలోను సహాయ పడవలసిందిగా కోరుతున్నాము."

దక్షిణ వియత్నాంలోని ప్రధాన పట్టణాల పైన, సైనిక స్థావరాలపైన జరుగుతున్న దాడిని యీ విప్లవ సైనిక సందేశ నిర్వహిస్తోంది.

వియట్‌కాంగులు దాడి ప్రారంభించిన రెండు రోజుల నుంచి విజయ పరంపరను పొందుతున్నట్లు వియాహదోద్యమ ప్రచార సంస్థ తెలిపినట్లు కూడా హనోయి రేడియో ప్రకటించింది.

ఉత్తర వియత్నాంలోని వియత్కాంగ్ శాశ్వత ప్రతినిధి గుయన్ పు సోయి నిన్న హనోయిలో ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, సాయుధ విప్లవ సైనికులు, ప్రజలు, ఇతర దేశభక్తుల సమిష్టి పోరాటం వల్లనే ప్రస్తుత కమ్యూనిస్టు ఉద్యమం సఫలమైందన్నారని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ తెలియజేసింది.

సైగాన్, హ్యూవంటి పట్టణాలలోఅమెరికా, దక్షిణ వియత్నాం ప్రభుత్వాలను వ్యతిరేకించే సంస్థలు వియత్కాంగులలో చేరాయన్నారు. అమెరికా, దక్షిణవియత్నాం ప్రభుత్వాలు అత్యంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కోవలసి వచ్చిందన్నారు. కీలుబొమ్మ సైనికులు చిత్తస్థైర్యం కోల్పోయారనీ, యీ సైనికదళాలు నిర్వీర్యం అవుతున్నాయని ఆయన చెప్పారు.

ఖాన్‌హోవా రాష్ట్ర రాజధాని కాత్రాంగ్‌లోను, ఘయన్ రాష్ట్ర రాజధాని హోవాలోను ప్రజలు తిరుగుబాటు చేశారన్నారు.

సైగాన్, హ్యూ, క్వాంగ్‌త్రి పట్టణాలలో నుంచి శక్తివంతమైన దాడులు జరిగాయన్నారు.

ప్రధాన లక్ష్యమైన బహువ జాతీయ బలాలతో వియత్కాంగ్‌ల పక్షమైనదనీ, హ్యూ, క్వాంగ్‌త్రిల మధ్య సంబంధాలు తెగిపోయాయనీ ఆయన చెప్పారు.

టోక్యో: నిన్న దాంత్ పట్టణం పూర్తిగా వియత్కాంగ్‌ల వశమైనట్లు ఉత్తర వియత్నాం వార్తా సంస్థ ప్రకటించింది.

ఇస్కస్ మహాసభలు: కమ్యూనిస్టుల పాత్ర

భారత్—సోవియట్ సాంస్కృతిక సంఘం 8వ జాతీయమహాసభ సందర్భంగా గుంటూరు బారగాడ్ (బ్రహ్మానందరెడ్డి స్టేడియం) మూడు రోజులపాటు మహాదేశాలు, మహాప్రజలు, మహా సైన్యత అనే నినాదంతో మార్మోగిపోయింది. రాజకీయాలతో సంబంధం లేదనే ఈ సంఘం సభలలో మితవాద కమ్యూనిస్టు నాయకుల ప్రత్యక్షంతో చెప్పకుండానే రాజకీయరంగు పూసుకొన్నది. మూడురోజుల తతంగానికి భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులలో ప్రముఖుడు, ప్రస్తుతం ప్రపంచ శాంతి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రమేష్‌చంద్ర, ఆంధ్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, శ్రీ జి. యల్లమందారెడ్డి ప్రభృతులు పర్యవేక్షణ జరిపారు.

మితవాద కమ్యూనిస్టుపార్టీ అడుగుజాడల్లో అనేక కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు, శాంతిసంఘాలు, మహిళాసంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు వున్నాయి. అయితే యిన్ని

ఆంధ్రపత్రిక ప్రతినిధి

తమ అనుబంధసంస్థలని పార్టీ బహిరంగంగా అంగీకరించదు. పార్టీతో ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకోడానికి వీలులేని వారికి ఈ అనుబంధ సంఘాలలో స్థానం వుంటుంది. అటువంటి వాటిలో ఇప్పుడు ప్రముఖ స్థానం వహిస్తున్నసంస్థ భారత్—సోవియట్ సాంస్కృతిక సంఘం.

మహాసభ ఆహ్వానసంఘంవారు అడుగడుగునా ఆశాభంగం పొందారు. గత ఏడాది ఆహ్వానసంఘం ఏర్పడినప్పుడు ఈ మహాసభలకు సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ కూడా హాజరవుతారని ప్రకటించబడింది. కాకతాళీయంగానైనా ఈ మహాసభలు జరిగిన సమయంలో ఢిల్లీలోవున్న సోవియట్ యూనియన్ ప్రధాని శ్రీ కోసిగిన్ ఈ మహాసభకు రాకపోవడం ఇటువంటి సాంస్కృతిక సంఘాలకు సోవియట్ అధినేత యిచ్చే ప్రాధాన్యం వూహించవచ్చు. ఇంకా ప్రకటించబడినవారిలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీయుతులు వి. కె. కృష్ణమీనన్, బలరాజసహాని, శ్రీమతి అరుణ అసఫాలి ప్రభృతులు హాజరుకాలేదు. న్యూఢిల్లీలోని సోవియట్ రాయబారి శ్రీ సెనోవ్‌కూడ హాజరుకాలేదు.

భారత్, సోవియట్ దేశాలమధ్య స్నేహ, సహకారం పెంపొందించడం ఈ సంఘం లక్ష్యం. సప్తాహంవలె కాకపోయినా మూడు రోజులపాటు ఈ సంకీర్తనం యథాశక్తిగా జరిగింది. లక్షలాది ప్రజలు వస్తారని పర్యవేక్షణ జరిపిన కమ్యూనిస్టు నాయకులు ఆశించారు. అయితే మొదటిరోజు కార్యక్రమానికి మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై వచ్చినందున, రాత్రి బహిరంగసభకు దాదాపు 40 వేలమంది వచ్చారు. శ్రీ అన్నాదురై ప్రసంగం కాగానే సగంమంది వెళ్లిపోయారు. మహాసభ సందేశంకంటే శ్రీ అన్నాదురై వ్యక్తిత్వానికి ఎక్కువ ప్రాధాన్యంరావటం ముఖ్యంగా మితవాద కమ్యూనిస్టు నాయకులకు అసహనం కలిగించింది.

అలాగే రెండవరోజు సభకు సినిమానటుడు శ్రీ కె. జగ్గయ్య(ఎం. పి) రావడంవల్ల దాదాపు 20 వేలమంది సభకు హాజరయ్యారు. మూడవ రోజు ప్రత్యేకాక్షరణ లేకపోవడంవల్ల పట్టణ వాసులను సభలు ఎక్కువగా ఆకర్షించలేకపోయాయి.

భారత్, సోవియట్ సాంస్కృతికసంఘంలో వాణిజ్య ప్రయోజనాలు కలవారు ఎక్కువ మంది వుండడం పలువురు కార్యకర్తలకు ఆగ్రహం కలిగించింది. మహాసభలో పలువురు ప్రతినిధులు అమెరికా, బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని, పెట్టుబడిదారీ విధానాలను నిశితంగా విమర్శించి, సోవియట్ ప్రతినిధుల అభినందనలు పొందారు.

రెండవరోజు బహిరంగసభలో శ్రీ రమేష్ చంద్ర ప్రసంగిస్తూ, రష్యా విప్లవదళాల్లో, స్వాతంత్ర్య పోరాటాలను చేస్తున్న సహోయాన్ని ఖండిస్తున్న కమ్యూనిస్టు చైనా, భారత్ అలీనవాద కమ్యూనిస్టుల ప్రచారాన్ని పరోక్షంగా నిసుర్రించారు.

తమ అతివాద చుక్కానులో కాంగ్రెస్‌లో ప్రముఖస్థానాన్ని పొందడంలో విఫలమైన శ్రీ కె. డి. మాలవీయ, శ్రీ అర్జున్ అరోరా ఎంటివారికి ఈ సంఘంలో ప్రముఖ స్థానమే లభించింది. కమ్యూనిస్టు వ్యతిరేకతకి నన్ను హీనులై సదస్యులు కూడా పరోక్ష స్థానాన్ని సంపాదించారు.

ఆఖరురోజున జరిగిన ఎన్నికలు వేదికపై నుంచి ప్రతిపాదించబడినవి. నిస్కర్షగావుండే కొందరు ప్రతినిధులు ఎన్నికల తతంగాన్ని విమర్శించారు. కార్యదర్శులను ఎదిరి వేదికపై వున్నవారే పేర్లు వ్రాసుకుంటున్నారని శ్రీ రావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

మహాసభకు హాజరుకాని అనేకమంది కేంద్ర కార్యవర్గంలో ప్రముఖ స్థానాలను పొందారు. స్థానికంగా అతివాద కమ్యూనిస్టులుఎవరూ ఈ మహాసభ పరిసరాలకు రాలేదు. మహాసభ నిర్వాహకులు తమ సహనాలకు భారత్—జాతీయకాంగ్రెస్, రష్యన్ కాంగ్రెస్‌లను లగించారు. మన జాతీయకాంగ్రెస్ సరాసరిగా చెప్పి, రివిజనిస్టులు (అతివాద కమ్యూనిస్టులు) కాంగ్రెస్ ఏకపక్షపోకడయాయని అతివాద కమ్యూనిస్టులు కార్మికులను, తమ అనుయాయులను నమ్మించడానికి ప్రయత్నించారు. అనేకమంది సామాన్యులు కూడా ఇదే భ్రమలో పడ్డారు.

మరికొన్ని ఇతరదేశాలతో సంబంధాలుపెంచుకోడానికి ఈ దేశంలో స్నేహసంఘాలు, వున్నాయి. అందులో ఒక్కటే కూడా ఇంత ప్రచారాన్ని సమర్థనాన్ని పొందియుండలేదు. అవి రాజకీయపార్టీల అనుబంధ సంఘాలు కావడమే ఇందుకు కారణం.

ఖైదీ ఆక్రందనం

హైదరాబాద్, ఫిబ్రవరి 1: "నన్ను ఉరికంబానికి పంపండి. లేదా విడుదల చేయండి" అని పన్నెండేళ్లుగా జైలు శిక్ష అనుభవిస్తున్న ఒక ఖైదీ ఆక్రందనం చేశాడు.

ఇక్కడ సెంట్రల్ జైలులో పరిస్థితులను లెక్కించడానికి ప్రత్యేక విచారణ వెళ్లినప్పుడు ఈ సంఘటన తటస్థించింది. ఆ ఖైదీ తలనెరిసినవాడు. గడ్డం బాగా పెరిగి ఉంది.

అతడు ఏవో లుడాసికి జైలు అధికారులు ఇష్టపడలేదు. కారాగారవాసం తనకు దుర్భరంగా ఉన్నదనీ, ఒంటరి జీవితంకంటే స్వేచ్ఛ లభించినా, చావు లభించినా తనకు ఇష్టమేనని ఆ ఖైదీ గొణిగాడు.

హత్యానేరానికి అతడు యావజ్జీవ ఖైదు అనుభవిస్తున్నాడు.

ఈ నేరం వెనుకటి హైదరాబాదు రాష్ట్రంలోని నాందేడ్ జిల్లాలో జరిగినందున, అతడి వ్యవహారాన్ని ఆంధ్ర, మహారాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కలసి చూడవలసివుంటుందని దర్యాప్తు చేయగా తెలిసింది. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అనంతరం ఈ ఖైదీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధినంలోకివచ్చాడు.

బెంగుళూరు, ఫిబ్రవరి 2: బెంగుళూరు—హిందూపూర్‌ల మధ్య, కోరమాండల్—మారికుప్పంల మధ్య నడిచే రైళ్లకు, జాగ్రత్తగా నిన్నరాత్రినుంచి పోలీసు కాపలా బందోబస్తు ఏర్పాటుచేస్తున్నారు.

మైసూరు రాష్ట్రంలో— హిందూపురం మార్కెట్ గారిడ్డపూరువద్ద హిందీ వ్యతిరేక ప్రదర్శకులు ఒక రైలును నిర్బంధించారు. రైలుకు కొంత నష్టంకూడా కల్గించడం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు.



వంతెన పునాది బావుల త్రవ్వకానికి ఉపయోగించే 'వాయు స్థంభన' యంత్రం

రాజమండ్రి పెద్ద గోదావరిపై రెండవ వంతెన నిర్మాణం

దేశంలో ఉత్తరాది, దక్షిణాదుల మధ్య రవాణా, రాకపోకలప్రస్తావ్య రాజమండ్రివద్ద గోదావరినదిమీది రెండవ వంతెన నిర్మాణం అత్యంత ప్రాముఖ్యం వహించింది. కలకత్తా—మద్రాసు రహదారిలో ఉన్న ఈ రైలు రోడ్డు వంతెన క్రింది అంతస్థులో ఒక బ్రాడ్‌గేజ్ రైలుమార్గాన్ని, పైది అంతస్థులో రెండు వైపులా 5 అడుగుల వెడల్పు కాలిబాటలతో ఉన్న 24 అడుగుల వెడల్పు రోడ్డును కలిగి ఉంటుంది. ఉక్కు దూలాలతో అమర్చబడిన 300 అడుగుల పొడవు 27 స్పాన్లు, 150 అడుగుల పొడవు 7 స్పాన్లుగల ఈ వంతెన ఆసియా ఖండంలోని అన్నింటికంటే పొడవైన రైలు—రోడ్డు వంతెనలలో ఒకటిగా రూపొందుతుంది. దేశపు తూర్పు భాగానికి, దక్షిణాదికి మధ్య రైలు, రోడ్డు రవాణాలను ఈ వంతెన సులభతరం చేయడంద్వారా అభివృద్ధి సరళమౌతుంది.

ఈ వంతెనను కలిపిన పునాదులు భూతలానికి క్రిందపడింది నిర్మాణం ఇప్పుడు చురుగ్గా సాగుతూంది. అవసరమైన ప్రధానమైన 35 స్థంభాలలో కొన్నిటిని గట్టుమీద 28 స్థంభాలు అప్పుడే సంపూర్తి కావస్తున్నాయి. మిగిలిన 7 స్థంభాల నిర్మాణాలను సమాంతరమైన ఘనాకారపు పని ఇప్పుడు జరుగుతూంది. రాజమండ్రి వైపు గట్టుకు దగ్గరలో ఉన్న నదీ గర్భం ఇసుకరాయిలోను, ఇతర మెత్తటి రాతి పొరలలోను కూడుకొని ఉన్నందువలన వంతెన స్థంభపు పునాదులు గట్టిగాను స్థిరంగాను పాతుకోబడే ముందు బాగా లోతుకు దిగి కూర్చుండవలసి వస్తుంది. ఈ పనిలో రైల్వేలు రు. 9 లక్షల విలువైన పశ్చిమజర్మనీ వాయు స్థంభన (ఎయిర్‌లాక్) యంత్ర పరికరాలను ఉపయోగిస్తూంది. కార్మికులు క్రిందికి దిగి రాతి పొరలను త్రవ్వే పనిలో ఉన్నప్పుడు నీటి వలన ఆటంకం లేకుండా పొడి వాతావరణంలో వారు పనిచేయడానికి వీలును ఈ వాయు స్థంభన యంత్రం కల్పిస్తుంది. ఈ పనులు నీటిమట్టానికి 100 అడుగులలోతు వరకు చేయవలసి ఉంటుందని అంచనా వేయబడినది. ఈ వాయుస్థంభన యంత్రం లోతుకు దిగి పనిచేసే కార్మికులు ఉన్నత వాతావరణ పీడన పరిస్థితులలో ఉంచారు కాబట్టి వారి భద్రతకు, ఆరోగ్య, అప్రమత్తతలకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వబడింది.

ఈ వాయుస్థంభన యంత్రపరికరాల సహాయంతో సుమారు 300 అడుగుల ఎల్.ఎస్.టి. వంతెన స్థంభపు పునాదులు త్రవ్వబడగలవని అంచనా వేయబడింది. ఈ పని సంపూర్తి అయ్యేటప్పటికి ఇప్పటివరకుగల భారతదేశ సివిల్ ఇంజనీరింగ్ చరిత్రలో కల్లా నీటిమట్టానికి అత్యధిక లోతులో అత్యంత భార వాయుపీడన పరిస్థితులను యోగించి చేసిన పనులలో ఇది మొదటిదిగా నమోదు చేయబడుతుంది.

★ దినఫలం ★

నూతన వ్యవహారాలకు : ఫిబ్రవరి 3 శనివారం మంచిది. 4 ఆదివారం తిథి మంచిది కాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు : ఫిబ్రవరి 3 శనివారం తిథి మంచిది. సాయంత్రం గం. 3.52 వరకు నక్షత్రం సామాన్యం (ధూమ్రయోగం మంచిదికాదు.) తరువాత మంచిది (ధాత్రి యోగం మంచిది) 4 ఆదివారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. (సాయంత్రం గం. 6.27 వరకు వజ్రయోగం మంచిది. తరువాత ఆనందయోగం మంచిది.)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం : ఫిబ్రవరి 3 : ఈ సంవత్సరం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. కొన్ని వ్యవహారాలు సులువుగా నెరవేరినా, మరి కొన్నింటిలో శ్రమపొందవలసి వస్తుంది. వృత్తి వ్యాపారాల్లో ఎప్పుడు ఏమి జరుగుతుందో అని ఆందోళన కలిగించే పరిస్థితి తరచుగా ఏర్పడుతుంది. సాహసములో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తగదు. ఉద్యోగంలో ఇతరులు చేసిన పొరబాట్లకుకూడా మీరే బాధ్యత వహించవలసి వస్తుంది. అప్పుడప్పుడు స్వల్ప అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విద్యార్థులు మొదటినుంచి శ్రద్ధగా చదవడం అవసరం.

3_2_1968 శనివారం

శకం 1899 మాఘమాస- 14

మేషం

లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. మీ తాలూకు డబ్బులు పోయే ప్రమాదం ఉంది. ఆరోగ్యం బాగా ఉండదు. అధిక వ్యయం జరుగుతుంది. భరణి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరము.

వృషభం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. నూతన పదవులను చేపట్టుకుంటారు. రోహిణి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

వృత్తిలో గౌరవం బాగా ఉంటుంది. వ్యాపారంలో నూతనవాకాశాలు లభిస్తాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. నిజ్జన సాంగత్యం లభించగలదు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయగలరు. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. పుష్యమీ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

సింహం

కొన్ని వ్యవహారాల్లో మీరు ఎంత శ్రమపడినా ప్రయోజనం ఉండదు. ఉద్యోగంలో ఎవరినీ నిశ్చేంగా నమ్మడం తగదు. ఆందోళన కలుగుతుంది. పుబ్బా నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

ఫలితంమాట ఎలాగవున్నా, ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరుతుంది. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వినోద కాంక్షేపాల్లో పాల్గొంటారు. ఉత్తరా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

తుల

మీకు ఇష్టం లేకపోయినా, ఇతరుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవలసి వస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతికక్షుల సంచలనం పెరుగుతుంది. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. స్వాతి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

మీ ఆలోచనలు మీకేకాకుండా మీ మిత్రులకుకూడా లాభించగలవు. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. అనూరాధ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

ధనుస్సు

మీరు ఎంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు ఎసుకూలంగా ఉంటాయి. పూర్వాషాఢా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. అధికారులవలన జరుగవలసినవ్యవహారాలు సులభంగానెరవేరతాయి.సంతోషకరమైన వార్తలను వింటారు. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కుంభం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకున్నట్లుగా నెరవేరతాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పూర్వాభాద్రా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మీనం

మీ ఆత్మ విశ్వాసమే అన్ని వ్యవహారాల్లోనూ అనుకూలతను సాధించగలదు. ప్రయాణాలు ప్రోత్సాహకరంగ ఉంటాయి. విలాస వస్తువులు కొంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ఉత్తరాభాద్రా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

-పు ... ష్

లేఖలు

ఉపాధ్యాయేతర సిబ్బందికి కరువుభ

రాజోలు నియోజకవర్గంలో అభివృద్ధి పథకాలు

అభివృద్ధి మండలి సమావేశంలో చర్చ

రాజోలు, జనవరి 20: ఈ నెల 18వ తేదీన ఇక్కడ జరిగిన జిల్లా అభివృద్ధి మండలి సమావేశమునకు జిల్లా కలెక్టరు శ్రీయు. ఎస్.కృష్ణన్ అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ చైర్మెన్ శ్రీ యస్.టి.పి.సి.సత్యనారాయణరావు, కార్యదర్శి శ్రీ వేగాపంటిరావు, అన్నిశాఖల జిల్లా అధికారులు, స్థానిక శాసన సభ్యులు శ్రీ కైదాల గణేశ్వరరావు, రాజోలు సమితి అధ్యక్షులు శ్రీ మంగిన వేణుగోపాలం, సమితి ఉద్యోగులు, అనేక గ్రామాల సర్పంచులు, తాలూకాలోని పలువురు ప్రముఖులు, పెద్ద రైతులు సభకు హాజరైనారు.

రాజోలు సమితి ప్రాంతంలో జరుగవలసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి సమితి అధ్యక్షులు శ్రీ గోపాలం వివరించారు. శాసన సభ్యులు శ్రీ గణేశ్వరరావు అంతర్వేది బంజరు భూముల సాగు పథకము, కేశనపల్లి కాల్వ స్కీము తదితర ముఖ్య పథకములను చేపట్టి కృషి చేయవలసిన అగత్యమును వివరిస్తూ సురుగు నీటి పారుదల సౌకర్యములు బాగు చేయుట పంటలు త్వరగా దెబ్బతినకుండునట్లు డ్రయినేజి స్కీములను అమలు జరుపుట అతిముఖ్యమని సూచించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరావు రైతులే రమరు ఇబ్బంది కరముగా ఉన్న చిన్న, చిన్న డ్రైనేజీలు బాగుచేయించుకొనుటలో శ్రద్ధ వహించి యకరాకు ఇంత యని రైతులే చందాలు పోగుచేసి పనిచేసుకొనుటఉత్తమమని సర్వతోముఖాభివృద్ధి పొందుచున్న రాజోలు సమితి రైతులు ఇందుకు పెద్ద పీట మార్గదర్శకులు అగుదురని తానాశించుచున్నట్లు తెలియ చేశారు. కేశనపల్లి సర్పంచ్ శ్రీయెనుముల బాపిరాజు, రామరాజులంక సర్పంచ్ శ్రీ కనుమూరురంగరాజు, శివకోడు సర్పంచ్ శ్రీ సున్నపనారాయణరావు, అంతర్వేది సర్పంచ్ శ్రీ వనమాలస్వామి తమ తమ గ్రామాభివృద్ధి పనులను తెలియ చేస్తూ అభివృద్ధి సాధించుటలో కలెక్టరు అవిరళకృషిని ప్రశంసించారు. శ్రీ బత్తిశ్రీరాములు రెండవ పంట సమయంలో కాల్వమొగ్గ గ్రామస్థులు కాల్వలకు గళ్లుకొట్టుట, ఇంజనులనుపయోగించి పెద్ద కాల్వలో నీటిని తోడి వేయుటవలన కలువ కట్ట కడపడి గ్రామాంతరానికి కలుగు నష్టబాధలను వివరించారు.

మహిళా మండలుల నిమిత్తమై ఇతోధికమైన కృషి జరుగ వలయునని శ్రీమతి బోసం సత్యవతీదేవి సూచించారు. రాజోలు సమితి ప్రాంతంలో ప్రవేశ పెట్టబడనున్న సూరంపథకములను గురించి ఆయాజిల్లా అధికారులు వివరించారు.సహకార బ్యాంకులు పంటలపై రైతులకిచ్చే ఋణములు తక్కువగాఉంటూ రైతుకి కావలసినంత మేరకు పెట్టుబడికి తగినంతగాలేవని పెచ్చు మెత్తములు మంజూరు కాబడవలయునని సూచించబడినది. భూమి తనఖాబ్యాంకులు కేవలము ఇంజన్లు కొనుటకు ట్రాక్టర్లు కొనుటకు మాత్రమే ఋణములు మంజూరు చేయుచున్నవనియూ, భూమిని మరమ్మత్తులకై ఋణముల మంజూరు చేయు విషయమై కేంద్రభూమి తనఖాబ్యాంకులకు జిల్లా అధికారులు, ప్రభుత్వము తగు సూచన లివ్వవలయునని స్థానిక భూమి తనఖాబ్యాంకు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు సూచించారు. రొయికలబాధా నివారణకై ఈ సమితిలో 10 గ్రామములలో ప్రయోగము జరుగగలదని, తదితర గ్రామస్థులందరూ ఈ ప్రయోగములో పాల్గొని ప్రయోజనముపొంద వలసినదిగా జిల్లా న్యాయాధికారులాధికారులు తెలియ జేశారు. కొబ్బరిచెట్లపై గల ఎలుకలను నాశనముచేసే పథకమును కూడా చేపట్టవలసిన ఆవశ్యకతను శ్రీ సుబ్బా సత్యనారాయణమూర్తి తెలియజేశారు. పంచాయితీలు తమ ఆదాయము పెంపొందించుటకు నీళ్ళపన్ను పోరంబోకులు, తమ ఏజెన్సీలోని వ్యాపారస్థులపై కొబ్బరి తదితర మొక్కలకు కాపాడి వాటి ఆదాయము ద్వారా తమ ఆదాయము పెంపొందించు కొనునని పంచాయితీలకు జిల్లా పంచాయితీ అధికారి సూచించారు. (స్వ.వి.)

విజయవాడలో త్యాగరాజ ఆరాధనోత్సవం

విజయవాడ, జనవరి 20: చంద్రోజ్జ్వల యుతిప్రసాదంలో నిర్వర్తిస్తున్నట్లుగానే విధి గతులలో, నిధి లీలలో అనేక పిర్యాదం రచించి శ్రీ త్యాగరాజస్వామి భూజకరుడై సాధువైన గానవిద్యను ప్రసరించి ప్రజలందరికి మనోహరానందాలు (?) యీ రోజు యిక్కడ జరిగిన శ్రీ త్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవ సభలో ప్రకటించారు.

"శ్రీ త్యాగరాజస్వామి జీవితంలో మన వ్యక్తులు, ఇష్టలో ప్రయోజనము, సౌకర్యాలో శుకదాసాగ, గానంలోదాసమూర్తి, సౌహార్దంలో సాక్షాత్తు ఇక్ష్వాకు"ని శ్రీ పోలవరపు రామచంద్రరావు వివరించారు.

శ్రీ త్యాగరాజ సంగీత కళా పరిషత్తు ఆధ్వర్యాన యీ రోజు జరిగిన శ్రీ రామప్రసాద్ సంధ్యా నిర్వాహకుల సంఘంలో శ్రీ త్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో భగవాన్ నిర్వాణం పంచరత్న కీర్తనలతో ఘనంగా జరుపబడినది.

సభలకు ప్రెసిడెంట్ శ్రీ సుబ్బారావు, శ్రీ త్యాగరాజ కళాపరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్. వి. రామారావు, శ్రీ ఎస్. వి. రాజారావు, శ్రీ ఎస్. వి. సుబ్బారావు, శ్రీ ఎస్. వి. రామ

ఆంధ్రలో అంతరిక్ష పరిశోధనా కేంద్రం

డా॥సారాభాయ్‌సూచన:తుంబాకేంద్రాన్ని సమితికి అంకితం చేయడంపై వివరణ

తిరువేంద్రం, ఫిబ్రవరి 1: రాకెట్ ప్రయోగించడానికి మరొక కేంద్రాన్ని తూర్పు కోస్తాలో ఏర్పాటు జేయాలని భారతదేశం సంకల్పించింది. బహుశా ఇది ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు కావచ్చునని, 1970 దశాబ్దారంభంలో ప్రయోగాలు ప్రారంభించవచ్చునని తెలుస్తోంది.

అంతరిక్ష పరిశోధన విషయాల భారత జాతీయ సంఘం అధ్యక్షుడు డా. విక్రమ్ సారాభాయ్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, నూతన కేంద్రానికి ఇంకా స్థల నిర్ణయం జరుగలేదన్నారు. నూతన కేంద్రం నుంచి ప్రయోగించే కృత్రిమ ఉపగ్రహాలు వార్తా ప్రసారాలకు, టెలివిజన్ ఆవసరాలకు వినియోగపడగలవని కూడా ఆయన చెప్పారు.

తుంబావద్దగల రాకెట్‌ప్రయోగ కేంద్రాన్ని అంతర్జాతీయ రాకెట్ కేంద్రంగా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి రేపు అంకితం చేయునున్న సందర్భంగా అమెరికా, సోవియట్ యూనియన్, ఫ్రాన్స్, బ్రిటన్, తూర్పు, పశ్చిమ జర్మనీలు, ఇటలీ, జపాన్, ఇండోనీసియా, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచి 35 మంది అంతరిక్ష శాస్త్రవేత్తలు, బక్క రాజ్య సమితి ఉప కార్యదర్శి శ్రీ ఫిలిప్ డిసేనీ హాజరవుతారని డా. సారాభాయ్ తెల్పారు.

భారతదేశంలో తయారు అయిన రోహిణి రాకెట్‌ను, విదేశాలలో తయారైన నైక్ — అపాచీ, సెంటార్ రాకెట్లను రేపు ఈ కార్యక్రమ సందర్భంగా ప్రయోగించడం జరుగుతుందని, నైక్ — అపాచీ రాకెట్ ప్రయోగానికిగాని, సెంటార్ రాకెట్ ప్రయోగానికిగాని ప్రధానమంత్రి మీట నొక్కుతారని ఆయన వివరించారు.

ఈ కార్యక్రమానికి ముందు శ్రీమతి గాంధి, తుంబారాకెట్ కేంద్రంలో తయారు అవుతున్న రాకెట్లను, ఆ సమీపంలోనే ఏర్పాటు అవుతున్న అంతరిక్షశాస్త్ర, సాంకేతిక కేంద్రాన్ని తిలకిస్తారు.

అంతరిక్ష పరిశోధనలో బాగా ముందంజ వేసిన దేశాలు ఉన్నప్పటికి, సమితి తరపున తుంబా కేంద్రాన్ని ఎన్నుకొనడం గమనార్హమని, ప్రపంచ వ్యవహారాలలో భారత్ అనుసరిస్తున్న వైఖరికి గొప్ప మన్నన కలదనడానికి ఇది ఒక నిదర్శనమనీ డా. సారాభాయ్ అన్నారు. వివిధ దేశాల వారు తన గడ్డపై సమైక్యంగా, సహకార భావంతో శాంతియుత ప్రయోజనాల కోసం అంతరిక్ష పరిశోధన జరిపే అవకాశాన్ని భారత్ ఇవ్వగలుగుతున్నదని చెప్పారు.

తుంబా కేంద్రాన్ని సమితి కేంద్రంగా అంకితం చేయడ మంటే సమితికి అప్పగించడం కాదనీ, ఆ కేంద్రం ఇకమీదట కూడా మన నిర్వహణలోనే ఉంటుందనీ, వివిధ దేశాల వారు సహకరించి అంతరిక్ష పరిశోధన జరిపేందుకు అవకాశం కల్పించడం మాత్రమే దీని లక్ష్యమనీ వివరించారు.

ఈ ఏడు భారత్ — జపాన్ దేశాలు, భారత్—ఉభయ జర్మనీలు, భారత్—సోవియట్ యూనియన్ దేశాలు సమిష్టిగా ప్రయోగాలు జరుపుతాయని డా. సారాభాయ్ తెలియజేశారు. ఇలాంటి ప్రయోగాలలో జపాన్ పాల్గొనడం ఇదే ప్రథమం. అమెరికా, ఫ్రెంచి బృందాలు కూడా తుంబా వద్ద సమిష్టిగా ప్రయోగాలు జరపడానికి సమాయత్తమవుతున్నాయి.

సమితి మాత్రాల ననుసరించి (అనగా శాంతియుత ప్రయోజనాలకు) తుంబావద్ద ప్రయోగాలు జరుపదలచుకున్నట్లు, ఏ దేశమైనా భారత్‌కు ప్రతిపాదన చేయవచ్చునని, అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందానికి — దానికి డా. సారాభాయ్ అధ్యక్షులు తెలియజేసిన మీదట ఆ దేశాన్ని అందుకు అనుమతించడం జరుగుతుందనీ, తుంబాకేంద్రం సైనిక లేదా రక్షణ ప్రయోజనాలను ఆశించి ప్రయోగాలు జరిపే కేంద్రం కాదనీకూడా ఆయన చెప్పారు.

తుంబాకేంద్రంలో వివిధ దేశాలనుంచి వచ్చిన సుమారు రు 2 కోట్లు విలువచేసే పనిముట్లు ఉన్నవనీ, వీటికోసం భారత్ విదేశీ ద్రవ్యం ఖర్చుచేయలేదనీ డా. సారాభాయ్ చెప్పారు.

—:o:—

కేంద్రమంతికి నల్లజండాల ప్రదర్శన

కొట్టాయం, ఫిబ్రవరి 1 : కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ పనంపల్లి గోవిందమీనన్ నేటిపాయంత్రం ఇక్కడ ఒకకాంగ్రెస్ కార్యకర్తల సభలో మాట్లాడడానికి వచ్చినప్పుడు స్వతంత్ర విద్యార్థుల సంఘం సభ్యులు కొందరు నల్లజెండాల ప్రదర్శన జరిపారు.

మంత్రి కారు సభాస్థలికి చేరగానే ప్రదర్శకులు నల్లజెండాలను ఎగురవేస్తూ, "హిందీ నశించాలి", 'పనంపల్లి వెళ్లిపో', 'మద్రాసు ప్రభుత్వ ద్విభాషా సూత్రాన్ని అమలుచేయాలి' అని నినాదాలుచేశారు.

దీనికి ప్రతిగా కాంగ్రెసుకు అనుకూలంగా ఉన్న విద్యార్థి సంఘం ప్రతినిధులు కొందరు ప్రదర్శనచేశారు. వీరు శ్రీ గోవిందమీనన్‌ను అభినందిస్తూ నినాదాలు చేశారు.

తర్వాత ప్రదర్శకులు శాంతియుతంగా వెళ్లిపోయారు.

ప్రకటన

ది 1—2—1968 నుంచి యీ దిగువ నుదహరించిన వారిని ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు మా న్యూస్ వెండరుగా నియమించడమైనది.

కె. గోవిందరావు. వర్ని, నిజాంబాద్ జిల్లా.

వేనోజరు,

ఆంధ్రపత్రిక

కావలెను

నెలకు రు. 100 నుండి 500 వరకు సంపాదించగోరు పార్ట్ టైం వర్కర్కి కావలెను. టెరిలిన్ షర్టింగులు, సూటింగులు శాంపిల్సుకై వ్రాయండి.

Kirti Textile Mills,
Arya Mohalla, Ludhiana.

శ్రీవేంకటేశ్వర యూనివర్శిటీ నోటిఫికేషన్

ఈ యూనివర్శిటీ పరీక్షలకు, పాఠ్యపుస్తకములు లేక టెక్స్ట్ పుస్తకములుగా తమ ప్రచురణలను నిర్ణయింపగోరు గ్రంథకర్తలు మరియు గ్రంథ ప్రచురణకర్తలు ప్రచురణ గ్రంథముల ప్రతులను రిజిస్ట్రారు, ఎస్.వి. యూనివర్శిటీ, తిరుపతివారికి 30 ఏప్రిల్ 1968 తేదికి మించకుండా చేరునట్లు పంపగోరబడుచున్నారు. ఇందుకు సంబంధించి అనుసరించవలసిన నిబంధనల కాపీలను, స్వంత అడ్రసు వ్రాసి తగిన స్టాంపును అంటించిన కవరు జతపర్చిన, అభ్యర్థనను రిజిస్ట్రార వారికి పంపి, పొందవచ్చును.

కె. వి. వి. సుబ్బరాజు, రిజిస్ట్రారు,
యూనివర్శిటీ ఆఫీసు, తిరుపతి,
తేది 20—1—68.

మరణం



అమరులు మెల్లి వెంకటేశ్వరరావు,
డెవలప్‌మెంట్ ఆఫీసరు, ఎల్.ఐ.సి. గుంటూరు
29—1—1968న తేదీన స్వర్గస్థులైరి. పెద్ద కర్మ ది. 7—2—1968 బుధవారం గుంటూరు నందు జరుపబడును.

సోదరుడు: రామబ్రహ్మం
కుమార్తె: లైలా.

సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ జనవరి 28 న హరిద్వార్ సమీపంలోని రాణిపూర్‌లో భారత హెవీ ఎలెక్ట్రికల్స్‌ను సందర్శించినప్పుడు ఆయనకు ఒక బాలుడు స్వాగతంయిస్తున్న దృశ్యం.

రాజకీయాల కతీతంగా కళా సంస్కృతుల వికాసం

ఆంధ్ర ప్రజా నాట్యమండలి రాష్ట్ర సదస్సు ప్రారంభిస్తూ గుమ్మడి ఉద్బోధ

విజయవాడ, ఫిబ్రవరి 2: "కేవలం ప్రజలకు విజ్ఞానాన్ని, వికాసాన్ని, వినోదాన్ని ప్రసాదించే సాంస్కృతిక సంస్థగానే ఆంధ్ర ప్రజానాట్య మండలిని రూపొందించటం—దానికి రాజకీయ పార్టీలముద్ర వేయవద్దు. రాజకీయ వాతావరణంతో కలుషితం చేయవద్దు. వెనకటి లోపాలేవో గ్రహించుకొని సవరించుకోండి. ఆ పరిస్థితులలో మాత్రమే నాబోటి కళాకారులు అనేకులు ప్రజానాట్య మండలికి అండదండలుగా నిలువగలరు." అని యీరోజు యిక్కడ మూడు రోజులపాటు నిర్వహింపబడుతున్న ఆంధ్ర ప్రజా నాట్యమండలి రాష్ట్ర సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ, ప్రముఖ సినీనటులు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ఉద్బోధించారు.

సినిమాకళ అభివృద్ధి నాటకకళా వికాసానికి అవరోధంగా వుంది అనే విమర్శకు సమాధానమిస్తూ, శ్రీ గుమ్మడి అది కేవలం దురభిప్రాయం అని స్పష్టం చేశారు. పాశ్చాత్య దేశాలలో మనకన్నా సినిమాకళ ఎంతో అభివృద్ధి చెందినా, నాటకకళ నిత్యనూతన ప్రయోగాలతో పురోగమిస్తూనే వుంది అని ఆయన వివరం చేశారు. మద్రాసు రాష్ట్రంలో కూడా సినిమాకళ ఎంతో విస్తరించినా ఒక్క మద్రాసు పట్టణంలోనే కొన్ని వందల ప్రదర్శనాలిచ్చే నాటకసంఘాలున్నాయని, గత 20 సంవత్సరాలలో తమిళ నాటకరంగం ఎంతో పురోగమించిందన్నారు.

ఆంధ్రదేశంలో నాటకకళ క్షీణించినమాట వాస్తవమే అని అంగీకరిస్తూ, అందుకు సినిమా కళమాత్రం కారణంకాదు అన్నారు. సినిమా కళ ఎక్కువ ఆకర్షణీయం, ఫలప్రదం అయినా నాటకకళ విశిష్టత సినిమాకళకు లేదని, మానవునికీ యంత్రానికీ వున్నంత భేదం యీ రెండు కళలకు వున్నాయన్నారు. సినీరంగం ఎంతో అద్భుతదృశ్యాలు చూపించినా, వూహాలోకాలు అందించినా అవన్నీ మనకు దూరంగా యాంత్రికంగానే వుంటాయి అన్నారు. నాటకరంగం అలాకాకనటులతో ప్రేక్షకులకు ప్రత్యక్ష సంబంధం కలిగి, విశిష్టమైన అనుభూతి పొందుతారు అన్నారు. యంత్ర ప్రయోగం చేత చంద్రమండలం చేరుకోకలిగినా, ఆ యంత్రాలను కనిపెట్టిన మానవుని విలువ, గొప్పతనం తగ్గదుకదా అన్నారు.

ఆంధ్రదేశంలో నాటకకళ క్షీణించటానికి మూడు కారణాలను శ్రీ గుమ్మడి పేర్కొన్నారు. ఆంధ్రదేశంలో పెద్ద పట్టణాలు లేకపోవటం, వివిధజిల్లాలలో నాటకాలు ప్రదర్శించేందుకు తగిన ప్రదర్శనశాలలు లేకపోవటం, సంఘటితమైన నాటక సమాజాలు లేకపోవటం ప్రధాన కారణాలు అన్నారు. నాటకరంగాన్ని వదిలి, ప్రముఖనటులు సినీరంగాన్ని ప్రవేశించటంవల్ల నాటకరంగానికి నష్టం కలగటంలేదా ? తద్వారా నాటకకళ క్షీణించటానికి దోహదం చేయటంకదా ? అందువల్ల సినీనటులు నాటకకళకు ద్రోహం చేసినవారు కావటంలేదా అనే ప్రశ్నకు సమాధానంగా శ్రీ గుమ్మడి పైదరాబాదు కూడా మద్రాసువలె అనేక సినీసంస్థలకు నిలయమై అభివృద్ధి చెంది, సినీనటులు అక్కడ స్థిరనివాసం ఏర్పరచుకోగలిగినప్పుడు వారుకూడా నెలకు 15 రోజులపాటు ఆంధ్రదేశంలోను, సంవత్సరానికి ఒక నెలరోజులపాటు యితరరాష్ట్రాలలోను నాటక ప్రదర్శనాలు యివ్వగలరని ఆరోజు ఎప్పుడు వస్తుందా అనే తమబోటి అనేక సినీనటులు ఎదురుచూస్తున్నారని స్పష్టంచేశారు.

ఆంధ్రదేశంలో నాటకకళా వికాసానికి సూచనలు చేస్తూ, ఆ సూచనలను పరిశీలించి యీ సదస్సు తరపున తీర్మానరూపంలో ప్రభుత్వానికి సమర్పించాలని వివరించారు.

ప్రతి జిల్లాకేంద్రంలో ప్రదర్శనయోగ్యమైన నాటకశాలల నిర్మాణం, నాటకకళా వికాసానికి ఎంతో అవసరం అని, అందుకు వినోదపు పన్నుగా ప్రభుత్వం వసూలుచేసే 25 శాతంలో 23 శాతం మున్సిపాలిటీలకు కేటాయించి, మిగతా 2 శాతం మాత్రమే కళాభివృద్ధికి కేటాయించటం చాలదని,యీ రెండు శాతంలో కూడా ఎక్కువభాగం సినీరంగానికి వెచ్చించటం జరుగుతుందని, అందువల్ల మున్సిపాలిటీలు ప్రభుత్వం కలిసి, మరో ఒకటో రెండో శాతాలధనం నాటకరంగానికి కేటాయించినట్లయితే ప్రతిజిల్లాకేంద్రంలోను చక్కని నాటకశాలలు ఏర్పడగలవని, అప్పుడు సినీనటులు కూడా నాటకకళకు సేవచేయటానికి అవకాశం ఏర్పడుతుంది అన్నారు. ఇంకా నాటకశాలల నిర్మాణానికి ఆర్థికలోపం వుంటే, సినీనటులు కూడా తమ ప్రదర్శనలద్వారా, విరాళాలద్వారా ఆర్థిక పుష్టి చేకూర్చటానికి ఎప్పుడూ సంసిద్ధమే అని స్పష్టం చేశారు.

ఆంధ్ర ప్రజానాట్యమండలి ఉద్ధరణ, నాట్యకళోద్ధరణ, సాంస్కృతికోద్ధరణగా పరిణమించి ఆంధ్రప్రజా నాట్యమండలి ఆదర్శ కళామండలిగా రూపొందాలని ఆశించారు.

ఈ సదస్సుకు శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ బయ్యన భీమయ్య (ఆహ్వానసంఘ అధ్యక్షులు) స్వాగతోపన్యాసం చేశారు.

మాస్టర్ వేణుగోపాల్ (సినీనృత్యదర్శకులు) శ్రీ ఎల్. వి. ప్రసాద్ (సినీనిర్మాత) ప్రసంగించారు. శ్రీ డి. జగన్నాథం కార్యక్రమాన్ని వివరించారు. శ్రీ ధైర్యానంద, భారత ప్రధాన న్యాయమూర్తి, డా. రాధాకృష్ణ, రాజమన్నార్ ప్రభృతులనుండి వచ్చిన సందేశాలను వినిపించారు.

ప్రథమంలో నాట్యమండలి స్వచ్ఛంద సేవకులు, యూనిఫారంలో కవాతు పదర్శనాలతో, కి. శే. డా. రాజారావు చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు.

ఆంధ్ర ప్రజానాట్యమండలికి సేవచేసి స్వర్గీయులైన డా. రాజారావు, రామచంద్రారెడ్డి, చదలవాడ కుటుంబరావు, నాదెండ్ల భాస్కరరావు, దర్శి చెంచయ్య ప్రభృతుల పురణార్థం ఒకనిముసం నివుసం వహించి, సభికులు శ్రద్ధాంజలి ఘటించారు.

నాగార్జునసాగర్ ప్రాంతంలో సహకార బియ్యం మిల్లులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 1 : నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలోని సమితి కేంద్రాలన్నింటిలోను త్వరలో సహకార బియ్యం మిల్లులు నెలకొల్పనున్నట్లు ఆంధ్రప్రదేశ్ సహకార భూమితనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి (ఎం.పి.) తెలియజేశారు. శ్రీ వెంగళరెడ్డి ఇటీవల నర్సరావుపేట పంచాయతి సమితి సమావేశంలో మాట్లాడుతూ ధరల స్థిరీకరణకుగాను రైతులకు విశేషంగా మార్కెటింగ్ సౌకర్యాలు కలుగజేయాలని అన్నారు. గ్రామాలలో సహకార ఉద్యమాన్ని పటిష్టంచేయాలని ఆయన చెప్పారు. వ్యవసాయోత్పత్తి పెంపొందించడానికి, రైతులకు సహాయపడేందుకు ప్రతి గ్రామంలోను మార్కెటింగ్ సొసైటీ ఏర్పాటుచేయాలని శ్రీ వెంగళరెడ్డి సూచించారు.

గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో త్వరలో ఏర్పాటయ్యే భారీ పరిశ్రమలకు ఉపయోగపడేందుకుగాను అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుచేయాలని అన్నారు. భారత్ భూగర్భ పరిశోధక సంస్థ అంచనాల ప్రకారం ఈ జిల్లా మెట్ట ప్రాంతాల్లో రాగి, తుత్తునాగం నిక్షేపములు గలవని కలెక్టర్ చెప్పారు. ప్రత్తి, మిర్చి, వేరుశనగ, చెరకు విశేషంగా పండిస్తే నాగార్జునసాగర్ ఆయకట్టు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నెలకొల్పడానికి ఎక్కువ వీలుపడుతుందని శ్రీ వెంకటరత్నం వివరించారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి మండలి కార్యకలాపాలను వివరించారు.

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఆర్.నరసింహారెడ్డి ప్రసంగిస్తూ 1550 ఎకరాల్లో దాళ్వాసంట వేయనున్నట్లు తెల్పారు.

సహకార సంఘాల ప్రత్యేక డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ సి. నారాయణస్వామి మాట్లాడుతూ నర్సరావుపేట సమితిలో రాబినంటుకింద స్వల్పకాలిక ఋణాలు ఇవ్వడానికి రు. 520 చేలు కేటాయింపబడినవని, కావున ప్రజలు అధిక సంఖ్యలో సహకార సంఘాల్లో చేరాలని విజ్ఞప్తిచేశారు.

సమితి అధ్యక్షుడు డాక్టర్ జి. కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ టి. జె. సోలమన్, సంతనూతలపాడు సర్పంచ్ శ్రీ ఎం. వీరయ్యచౌదరి, పమిడిపాడు సర్పంచ్ శ్రీ షేక్ సయ్యద్‌హుస్సేన్, విప్పర్లరెడ్డిపాలెం సర్పంచ్ శ్రీ పి. కొండారెడ్డి ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు.

—:o:—

మద్రాసు మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 2 :

వెండి కిలోగ్రాం	రు. 535—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 5—40
వెండి లోకల్ సిల్వర్ కిలోగ్రాం	రు. 515 00

బంగారం (14 కారెట్లు)

1 గ్రాము	రు. 10.00

నగలబంగారం (22కారెట్లు)

1 గ్రాము	రు. 16.00

బంగారం (24 కారెట్లు)

10 గ్రాములు	రు. 158 50

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలో గ్రాములు రెడి	రు. 290—00

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాములు	116.00

ఆముదం

100 కిలో గ్రాములు తిరువత్తూరు	రు. 315—00

★ మార్కెట్ ధరలు ★

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగు డైరెక్టరు నేడు అందచేసిన ది 1—2—68 నాడు ఉత్పత్తిదారులనుండి కొనుగోలుచేసిన వ్యవసాయ పంటల టోకు ధరలు క్వింటాల ఆనగా 100 కిలోగ్రాములు లేదా 202వ్వర పౌనులు (సంచి, బర్చులు, పన్నులు మినహా ధరలు రూ.లు, పైసలలో.

1. ధాన్యం:— నంబర్లు

	జి. ఇ. బి.—24	కిచిడి	ఎస్.కె.కె	మొవ్వసన్నాలు
55.00	55.00	55.00	55.00	55.00

మొలగొలుకులు అక్కుళ్లు 46.00 సన్నాలు

2. బియ్యం:—నంబరు

	జి. ఇ. బి—24	కిచిడి	సి.కె.కె.	వ్వసన్నాలు
86.42	86.42	86.42	86.42	86.42

మొలగొలుకుల. అక్కుళ్లు 72.69 సన్నాలు

3. నారు:—

	1వ రకం	2వ రకం	3వ రకం.
విజయనగరం	—	—	—
ఆముదాలవలస	—	—	—
కలకత్తాలో అస్సాం బాటం		105.83	

4. వేరుశనగ—కాయలు

	పప్పు		నూనె
విజయవాడ	91.30	131.25	283.50
నంద్యాల	105.00	141.60	271.00
ఆదోని	—	—	—
కడప	100.00	137.50	—
చిత్తూరు	98.00	135.00	294.00
అనంతపురం	105.00	141.66	285.00
విజయనగరం	—	—	—
ఆముదాలవలస	—	—	—
మచిలీపట్నం	—	—	290.00
తెనాలి	97.50	—	292.50
నరసరావుపేట	—	—	—

5. అపరాలు:

	కందులు	మినుములు	పెసలు	శనగలు
విజయవాడ	123.00	130.00	120.00	150.00
గుంటూరు	—	—	—	—
రాజమండ్రి	120.00	130.00	135.00	—
విజయనగరం	—	—	—	—
పార్వతీపురం	—	—	—	—
ఆముదాలవలస	—	—	—	—
ఒంగోలు	136.00	140.00	137.00	—

6. జీడిపప్పు:

	అమెరికన్	ఇండియన్	బద్దలు	ముక్కలు
మోరి	911.11	—	772.72	568.18
పేటపాలెం	1018.18	909.09	745.45	572.72

7. బెల్లం:

	1వ రకం	2వ రకం	3వ రకం
అనకాపల్లి	162.60	145.40	130.00
ఎందూపురం	—	—	—
చిత్తూరు	142.00	130.00	112.50
తాడేపల్లిగూడెం	150.00	130.00	120.00
తుని	150.00	135.00	125.00

8. పసుపు:—

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	219.00	220.00
కడప	—	—

9. పచ్చిమిర్చి :

	లావురకం	సన్నరకం
విజయవాడ	20.00	25.00
ఏలూరు	25.00	30.00
రాజమండ్రి	33.00	—

10. నువ్వులు:—

	ఎర్రవి	నల్లవి
తుని	166.66	154.66

11. చింతపండు:—

	హిందూపురం 1వ రకం	2వ రకం	చిత్తూరు	తుని
	—	—	200·00	
12. పొగాకు:(ఉత్తరాదినాటురకం			200.00	

13. నిమ్మకాయలు :(1000కి

	పెద్దవి	చిన్నవి
విజయవాడ	40.00	30.00
తెనాలి	25.00	18.00
ఏలూరు	32.50	—
నెల్లూరు	—	—
రాజమండ్రి	—	—

14. ఉల్లిపాయలు:—

	బళ్లారి	నాటు	తిరువూరు	చిల్లపాయ
తాడేపల్లిగూడెం	—	—	17.50	—
హిందూపురం	—	—	—	
కడప	17.86	—	—	

15. జొన్నలు:—

	తెల్లవి	పచ్చవి
అనంతపురం	—	—
నరసరావుపేట	—	—

16. నెయ్యి:— గుంటూరు — ఒంగోలు 830.00

17. మిర్చి:—

	జి. 2 1వరకం	జి.2 2వ రకం	లావురకం	పచ్చవి 1వరకం	2వరకం
గుంటూరు	—	—	—	—	
కడప	—	—	170.00		
తుని	—	—	—	—	

18. కొబ్బరికాయలు:(1000కి)

	క్రొత్తవి	పాతవి
విజయవాడ	380.00	500.00
రాజమండ్రి	445.00	530.00
పాలకొల్లు	330.00	500.00

19. పత్తి:—ముంగారి పారం అక్టోబ్ కొకి నాడాన్ పి. 216 ఎన్.

ఆదోని దూది)
ఆదోని (పత్తి)
పామర్రు (పత్తి)
గుంటూరు (పత్తి)

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 2 : కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	85—95
2. చస్తి జొన్నలు	60—80
3. పచ్చ జొన్నలు	66—69
4. పసుపు	190—280
5. కందులు	135—137
6. ఎర్రకందులు (చిన్నవి)	125—130
7. పెసలు	120—125
8. మినుములు	134—140
9. అంకలు	
10. శనగలు	150—155
11. ఉలవలు	55—56
12. బెల్లము	135—165
13. మిర్చి	130—190
14. చింతపండు	150—290
15. ఉల్లిగడ్డ	15—19.50
16. గోధుమలు	170—190
17. ఎర్ర గోధుమలు	
18. మక్క గోధుమలు	
19. కుసుమలు	80—83
20. నువ్వులు	150—214
21. ఇలాతి పలుకు చిన్నవి	100—116
22. ఇలాతిపలుకు పెద్ద	160—162
23. ఆముదాలు	119—120
24. పత్తి గింజలు	58—60
26. మంచినూనె	27—75
26. పెద్ద కందిపప్పు	195—200
27. చిన్న కంది పప్పు	180—185
28. మినపప్పు	190—192
29. పెసరపప్పు	174—176
30. శనగపప్పు	208—210
31. సిరిశనగపప్పు	248—250
32. అంకపప్పు	
33. ధనియాలు	130—135
34. ఇలాతికాయ	105—110

హైదరాబాదు వెండి మార్కెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 2 : సముద్రాల రామపులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, పోస్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 513—00
2. వెండి 10 గ్రాములు రు. 5—20

వివిధ మండలాలలో వనస్పతి ధరలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 : ఫిబ్రవరి 1 నుంచి వివిధ మండలాలలో వనస్పతి ధరలు యీ క్రిందివిధంగా వున్నట్టు, కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేస్తున్నది.

ఉత్తరమండలంలో 1 కిలోగ్రాం రు. 3—90 (25 పైసలు తగ్గింది). పశ్చిమ మండలంలో 1 కిలోగ్రాం రు. 3—89 (15 పైసలు తగ్గింది). తూర్పుమండలంలో 1 కిలోగ్రాం రు. 4—01 (12 పైసలు తగ్గింది). దక్షిణమండలంలో 1 కిలోగ్రాం రు. 4—04 (మార్పులేదు).

ది ఇండియన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫేర్, మద్రాస్—1968 కి వచ్చువారికి అత్యంత ఆధునిక వసతుల నివాస భవనము.

"వివేకా టూరిస్ట్ హోమ్"
27/2&27/3,వాల్స్‌రోడ్, ఎగ్మూరు, మద్రాసు—8. (ఫోన్: 84198
అన్ని రూములకు బాత్ అటాచ్‌మెంటు, కార్లకు విశాలమైన పార్కింగు వసతులు.

దేహపుష్టికి ఆరోగ్యానికి
కుండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
69 సంవత్సరములనుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ఖిత్తర్)లిమిటెడ్
మద్రాసు-17

చీరాల మునిసిపాలిటీ

నోటీసు

ఇందుమూలముగా నమస్తమైన వారికి తెలియజేయునది యేమనగా 1965 సం.పు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము యొక్క సెక్షను 83 క్రింద సంవత్సరమునకు వృత్తి పన్నులు, జంతువుల పన్నులు, వాహనముల పన్నులు, సదరు చట్టము 81 సెక్షను మరియు సెక్షనులు 96, 103, 113 అనుసరించి యీ దిగువ షెడ్యూలులో చూపబడినవిధముగా ది. 1—4—1968 నుండి విధించుటకు చీరాల మున్సిపల్ కౌన్సిలువారు ది. 25—1—68 నెం. 320, 321 రు తీర్మానములలో నిర్ణయించి యున్నారు. ఇందుకు ఆక్షేపణలు వున్నయెడల అట్టి ఆక్షేపణలు నెలరోజులలోగా పంపబడినవి మాత్రము మున్సిపల్ కౌన్సిలు వారిచే పరిశీలించబడును. నెలరోజులు తరువాత వచ్చు ఆక్షేపణలు పరిశీలించబడవు.

చీరాల,
ది. 30—1—68

సి హెచ్. ఎస్. ఆర్. ఏ. శర్మ,
శెక్రటరీ,

షెడ్యూలు

జంతువులు, బండ్లు మరియు వాహనములపై పన్ను

1965వ సం.పు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టపు 103 మరియు 113 సెక్షనులక్రింద వాహనములు, బండ్లు మరియు జంతువులమీద పన్నులు యీ క్రింది విధముగా సంవత్సర ప్రతిపదికమీద ది. 1—4—68 నుండి చీరాల మున్సిపాలిటీలో విధింపబడును.

వ. నెం.	జంతువులు, వాహనములు మరియు బండ్ల వివరములు	ది. 1—4—68నుండి విధింపబడు నం.నకుపన్ను	ప్రస్తుతము అర్థ నం.నకువున్నపన్ను
1	2	3	4
1.	ఒకటి లేక అంతకంటే ఎక్కువ జంతువులచే లాగబడుటకు స్ప్రింగులు లేక స్ప్రింగులవలె పనిచేయు తదితర ఉపకరణములచే నిర్మింపబడిన ప్రతి నాలుగు చక్రముల వాహనమునకు.	రు. 30—00	రు. 10—00
2	ఒకటి లేక ఎక్కువ జంతువులచే లాగబడుటకు స్ప్రింగులు లేక స్ప్రింగులవలె పనిచేయు యితర ఉపకరణములచే నిర్మింపబడిన ప్రతి రెండుచక్రముల వాహనములు, న్యూమాటిక్ టైరు చక్రముల బండితోసహా, కానీరియల్ నెంబరులోని (ఎ) మరియు బి)లో చెప్పబడిన బండ్లను మినహాయించి ప్రతి వాహనమునకు.	రు. 10—00	రు. 3—0
	ఎ) నాటుబండ్లు మరియు జట్కా బండ్లు ప్రతి వాహనముపకు.	రు. 6—00	రు. 3—00
	బి) ఒంటెద్దు బండ్లు ప్రతి వాహనమునకు.	రు. 6—00	రు. 2—50
3.	ప్రతి ఒక సైకిలు రిక్షాకు.	రు. 12—00	రు. 3—00
4	ప్రతిఒక బైసికిలు లేక స్కైసికిలుకు.	రు. 4—00	రు. 2—00
5.	పసిపిల్లల పెరంబులేటరు లేక తోపుడుబండి కానటువంటి యితరము లై